Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 210 విశాఖపట్నం, 02 జూన్ 2024 ఆదివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## సజావుగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక ఎన్నికలలో తుదిఘట్టమైన ఓట్ల లెక్కింపు ప్రకియ ఈ నెల 4వ తేదీన ఆంధ్రా యూనివర్శిటీలో జరగనుందని, ఈ కార్యక్రమం ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు కృషిచేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా.ఎ.మల్లికార్జున రిటర్నింగ్ అధికారులను, పోలీస్ అధికారులను కోరారు. జూన్ 4వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తిచేసినట్లు కలెక్టర్ తెలిపారు.

శనివారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఓట్ల లెక్కింపు ఏర్పాట్లు, చేపట్టవలసిన చర్యలు, భద్రతా ఏర్పాట్లపై రిటర్నింగ్ అధికారులు, పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశాన్ని పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్‌తో కలిసి కలెక్టర్ నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 4న జరగనున్న ఓట్ల లెక్కింపు సమయంలో రిటర్నింగ్ అధికారులు, పోలీస్ అధికారులు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్ట్రాంగ్ రూము నుంచి బ్యాలెట్ బాక్సులను పొందిన నాటి నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ముగిసేవరకు అనుక్షణం అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రతి విషయం కేంద్ర ఎన్నికల సంఘం మార్గనిర్దేశాలకు అనుగుణంగా ఉండాలని స్పష్టం చేశారు. ఓట్ల లెక్కింపు భద్రతలో భాగంగా పార్లమెంట్ నియోజక వర్గంతో పాటు ప్రతి శాసనసభ నియోజకవర్గానికి ఒక ఏసీపిని నియమించినట్లు చెప్పారు. కావున పోలీస్ అధికారులు ముందుగానే వారి నియోజకవర్గం ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించు కోవాలని సూచించారు. పార్లమెంట్ నియోజకవర్గంకు 104 టేబుళ్ళు, శాసనసభ నియోజక వర్గాలకు 98 టేబుళ్ళు సిద్ధం చేయడం జరిగిందన్నారు. ప్రతి కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లతో పాటు మైక్రో అబ్జర్వర్ ఉంటారని కలెక్టర్ స్పష్టం చేశారు. కౌంటింగ్ కేంద్రం వద్దకు కేంద్ర ఎన్నికల సంఘం, జిల్లా ఎన్నికల అధికారి, రిటర్నింగ్ అధికారులు జారీచేసిన గుర్తింపు కార్డులు పొందిన వారికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. రాజకీయ పక్షాల ఏజెంట్లు ఒకసారి కేంద్రంలోకి వచ్చిన పిదప కౌంటింగ్ ముగిసే వరకు బయటకు వెళ్లేందుకు అవకాశం లేదని, ఇతరత్రా కారణాల దృష్ట్యా వెలుపలకు వెళితే మరలా వచ్చే అవకాశం లేదని కలెక్టర్ తేల్చిచెప్పారు. అలాగే ఒక నియోజకవర్గ ప్రతినిధి మరో నియోజకవర్గంకు వెళ్లేందుకు అవకాశం ఉండబోదని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఏజెంట్లకు కూడా ఇదే వర్తిస్తుందని చెప్పారు.ఆర్.ఓలు జారీచేసే గుర్తింపు కార్డులపై స్వయంగా సంతకం చేసి ఉండాలని, అంతేగాని ఫ్యాక్స్ మెయిల్స్ వంటివి వేయరాదని, ఇప్పటికే అటువంటివి జారీచేసి ఉన్నట్లయితే, అటువంటి వాటిని రద్దు చేసి, కొత్త గుర్తింపు కార్డులను మంజూరు చేయాలని సూచించారు. గడువులోగా వచ్చిన పోస్టల్ బ్యాలెట్లను స్ట్రాంగ్ రూము లలో భద్రపరచడం జరిగిందని, అలాగే రోజువారీ వచ్చిన పోస్టల్ బ్యాలెట్లతో పాటు కౌంటింగ్ ప్రక్రియ ముందు వరకు వచ్చిన పోస్టల్ బ్యాలెట్లను కూడా పరిగణలోకి తీసుకోవాలని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసినట్లు తెలిపారు. స్ట్రాంగ్ రూములను పోలీస్ అధికారులతో కలిసి ప్రతి రోజూ సందర్శిస్తున్నామని అన్నారు. అలాగే అన్ని నియోజక వర్గాలకు సంబందించిన కౌంటింగ్ ఏర్పాట్లు పూర్తయినట్లు, రిటర్నింగ్ అధికారులు కూడా ధ్రువీకరించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ నెల 4న కౌంటింగ్ దృష్ట్యా 3వ తేదీ అర్ధరాత్రి నుంచి 4వ తేదీ అర్ధరాత్రి వరకు మద్యం దుకాణాలు మూసిఉంచాలని పోలీస్ కమిషనర్‌ను కోరారు.అనంతరం ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబందించిన పలు అంశాలపై ఆర్.ఓలకు, పోలీస్ అధికారులకు కలెక్టర్ వివరించారు.

పోలీస్ కమిషనర్ ఎ.రవిశంకర్ మాట్లాడుతూ కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు చెప్పారు. స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. కౌంటింగ్ కోసం కూడా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేశామన్నారు. ఏ.యులో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని, బందోబస్తు నిర్వహించాలని పోలీస్ అధికారులను

(మిగతా 2లో)

## హెచ్‌పిసిఎల్ సిఎండికి ఏయూ డాక్టరేట్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సిఎండి పుష్పకుమార్ జోషికి ఏయూ డాక్టరేట్ లభించింది. ఏయూ హ్యూమన్ రిసోర్సెస్ విభాగం నుంచి 'అక్షయపథ్- ఏ లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ ఇనీషియేటివ్ త్రూ ఎమోషనల్ అండ్ సోషల్ ఇంటిలిజెన్స్ కాంపిటెన్సీస్, ఏ కేస్ స్టడీ ఇన్ హెచ్‌పిసిఎల్' అంశంపై జరపిన పరిశోధనకు డాక్టరేట్ లభించింది. శనివారం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి నుంచి డాక్టరేట్ ఉత్తర్వులను పుష్పకుమార్ జోషి స్వీకరించారు. అనంతరం ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఏయూ నిర్వహిస్తున్న స్టార్టప్ ఇంక్యుబేషన్‌తో అనుసంధానం అవడం, ఏయూ అభివృద్ధిలో భాగం అవుతామని పుష్పకుమార్ జోషి తెలిపారు. ఏయూలో విభిన్న అంశాలలో సాధిస్తున్న ప్రగతిని వీసీ ప్రసాద రెడ్డి వివరించారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏర్పేడు సీఎంఆర్ కర్మాగారంలో గ్యాస్ లీక్



**తిరుపతి:** రాజులపాలెం మండలం ఏర్పేడు సీఎంఆర్ అల్యూమినియం కర్మాగారంలో భారీ ప్రమాదం జరిగింది. ప్రమాద వశాత్తూ ఒక్కసారిగా గ్యాస్ లీక్ కావడంతో సుమారు 30 మంది తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. బాధితుల్లో 25 మంది మహిళలు ఉండటం గమనార్హం. అస్వస్థకు గురైన కార్మికులను హుటాహుటిన రేణిగుంట బాలాజీ హాస్పిటల్‌కు తరలించారు. వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో ఐసీయూలో చికిత్స అందిస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు

(మిగతా 2లో)

## ఆఫ్ఘన్‌లో పడవ మునిగి 20 మంది మృతి



**ఆఫ్ఘనిస్తాన్ :** ఆఫ్ఘనిస్తాన్‌లో నదిని దాటుతుండగా పడవ మునిగిపోవడంతో 20 మంది మృతి చెందారు. ఈ ఘటనను తాలిబాన్ అధికారి ధృవీకరించారు. మహ్మంద్ దారా జిల్లాలో నది దాటుతుండగా పడవ మునిగిపోవడంతో మహిళలు, చిన్నారులు సహా 20 మంది మరణించారని నంగర్‌హర్ ప్రావిన్స్‌లోని సమాచార మరియు సాంస్కృతిక శాఖ ప్రాంతీయ డైరెక్టర్ ఖురైషీ బద్లోన్ తెలిపారు. గ్రామస్తుల ప్రకారం, పడవలో 25 మంది ప్రయాణిస్తున్నారని, వారిలో ఐదుగురు ప్రాణాలతో బయటపడ్డా రని బద్లోన్ తెలిపారు. ఒక పురుషుడు, ఒక మహిళ, ఇద్దరు అబ్బాయిలు మరియు ఒక అమ్మాయితో సహా ఇప్పటివరకు ఐదు మృతదేహాలను వెలికితీసినట్లు నంగర్హర్ ఆరోగ్య శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఆ ప్రాంతానికి వైద్య బృందాన్ని, అంబులెన్స్‌లను పంపినట్లు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు

(మిగతా 2లో)

## జలదిగ్బంధంలో మణిపూర్ : ఐదుగురు మృతి



**మణిపూర్:** మణిపూర్ లో రెమాల్ తుపాను బీభత్సాన్ని సృష్టించింది. భారీ వర్షాలు, వరదల కారణంగా ఐదుగురు మరణించారు. మరో 13మంది గాయపడ్డారు. లక్షలాది మందిపై వరదల ప్రభావం పడింది. ఇంఫాల్ నగరం నుంచి ప్రవహించే చాలా నదుల్లో నీటి మట్టాలు వేగంగా పెరుగుతున్నాయి. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా పాఠశాలలు, కళాశాలలకు రెండు రోజుల పాటు సెలవులు ప్రకటించినట్లు అధికారులు తెలిపారు.

స్థానిక మీడియా కథనం మేరకు వరద బీభత్సానికి మే 28 నుంచి మే 31 వరకు వరుసగా ఐదుగురు మరణించారు. సహాయ, విపత్తు నిర్వహణ శాఖ తాజా సమాచారం ప్రకారం రాష్ట్రంలో 255 గ్రామాలు, ప్రాంతాల్లో మొత్తం 1,26,950 మంది జలదిగ్బంధమయ్యాయి. 16,364 ఇళ్లు దెబ్బతిన్నాయి. వరదల్లో చిక్కుకున్న 20,504 మంది ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. 522 హెక్టార్ల పంట ప్రాంతాలు నష్టపోయాయి. కొండ జిల్లాల్లోని అనేక ప్రాంతాల్లో గత మూడు రోజుల్లో 292 కొండచరియలు విరిగి పడ్డాయి. బాధితుల కోసం 51 సహాయక శిబిరాలను ప్రారంభించినట్లు అధికారిక నివేదిక తెలిపింది. ఆదివారం నుంచి.. ఇంఫాల్ గుండా ప్రవహించే చాలా నదులలో నీటి మట్టాలు వేగంగా పెరిగాయి. రెండు ప్రధాన నదులు ఇప్పటికే ఇంఫాల్ తూర్పు, పశ్చిమ జిల్లాల్లోని అనేక ప్రాంతాలకు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి.

**సహాయ సామాగ్రి పంపిణీ**

ఇంఫాల్ వెస్ట్, ఇంఫాల్ ఈస్ట్ జిల్లాల్లో నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్డీఆర్ఎఫ్), ఇంఫాల్ వెస్ట్ జిల్లాలో వైమానిక దళం, నౌకాదళం, సైన్యాన్ని మోహరించారు. ఇంఫాల్ ఈస్ట్, ఇంఫాల్ వెస్ట్, బిష్ణుపూర్, జిరిబామ్, నోనీ, కాంగ్పోక్పి, తమెంగ్లాంగ్, చందేల్, చురాచంద్పూర్, సేనాపతి, కక్చింగ్ సహా పలు వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక సామగ్రిని పంపిణీ చేశారు. ఇప్పటి వరకు 969 మంది పురుషులు, 992 మంది మహిళలు, 601 మంది పిల్లలతో సహా మొత్తం 2,561 మందిని రక్షించినట్లు రెస్క్యూ మిషన్‌లో మోహరించిన అసోం రైఫిల్స్ తెలిపింది. అసోం రైఫిల్స్‌కు చెందిన పదహారు దళాలు మే 30న 2,050 మందికి, మే 31న 3 వేల మందికి ప్యాక్ చేసిన ఆహారాన్ని పంపిణీ చేశాయి.

**వరద ప్రాంతాలను సందర్శించిన సిఎం..**

ఇంఫాల్ పట్టణం, చుట్టుపక్కల వరద ప్రభావిత ప్రాంతాల్లో నీటి మట్టాలు నెమ్మదిగా తగ్గుముఖం పడుతున్నాయని అధికారులు తెలిపారు. అయితే

(మిగతా 2లో)

## కన్యాకుమారిలో ముగిసిన మోదీ ధ్యానం



కన్యాకుమారిలో ప్రధాని మోదీ ధ్యానం ముగిసింది. ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. వెళ్లే ముందు అక్కడి వివేకానందుని విగ్రహానికి పూలమాలవేసి నమస్కరించారు. దాదాపు 45 గంటల పాటు రాక్ మెమోరియల్‌లో గడిపారు ప్రధాని మోదీ. తమిళకవి తిరువళ్లువార్‌కు నివాళులు అర్పించారు. ధ్యాన్య సమయంలో కేవలం ద్రాక్ష రసం, టెంకాయ నీళ్లు మాత్రమే సేవించారు. లోక్‌సభ తుది దశ పోలింగ్ వేళ ప్రధాని మోదీ చేపట్టిన 45 గంటల దీక్ష ముగిసింది. దీక్ష పూర్తి చేసుకున్న మోదీ రాక్ మెమోరియల్ నుంచి బయటకు వచ్చారు. తమిళనాడులోని కన్యాకుమారి దగ్గర మోదీ మూడు రోజులు పాటు ధ్యానం చేశారు. వివేకానంద ధ్యానమందిరం ఈ కార్యక్రమానికి వేదికయ్యింది. ధ్యానం సమయంలో కేవలం ద్రవ రూపంలోని ఆహారాన్ని మాత్రమే తీసుకున్నారు. గురువారం సాయంత్రం ఆరుగంటల సమయంలో ఆయన ధ్యానం ప్రారంభమయ్యింది. కన్యాకుమారి భగవతీ అమ్మన్ ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి దీక్షను

(మిగతా 2లో)

## నర్సీపట్నంలో "శాంతి భద్రతల పరిరక్షణ అవగాహన సదస్సు"



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** 2024 సార్వత్రిక ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ ఈరోజు సాయంత్రం విడుదల అవనున్న నేపథ్యంలో, 4వ తేదీన 6 అసెంబ్లీ మరియు అనకాపల్లి పార్లమెంట్ నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు అనకాపల్లి మండలం, శంకరం గ్రామం, కలెక్టరేట్ వద్ద గల ఫ్యూచర్ వరల్డ్ స్కూల్‌లో ఓట్ల లెక్కింపు, ఫలితాలు విడుదల సందర్భంగా వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్య కర్తలు మరియు ప్రజలు సంయ మనంతో వ్యవహరించాలని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ కోరారు.నర్సీపట్నం, రామచంద్ర ఫంక్షన్ హాల్‌లో జరిగిన సమావేశానికి నర్సీపట్నం నియోజక వర్గంలోని నర్సీపట్నం, మాకవర పాలెం, గొలుగొండ నాతవరం మండ లాలకు చెందిన వై.సి.పి., టి.డి.పి, జనసేన., బి.జె.పి మరియు ఇతర పార్టీల ముఖ్య నాయకులతో "శాంతి భద్రతల పరిరక్షణ అవగాహన సదస్సు" ను జిల్లా ఎస్పీ మురళీకృష్ణ నిర్వ హించారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీలు సంయమనంతో వ్యవహరించి, జిల్లాలో ఎన్నికల సరళిని ప్రశాంతంగా జరిపేందుకు సహకారం అందించినందుకుగాను అభినందించారు అదే విధమైన సంయమనం, సహకారం ఈరోజు విడుదల అవనున్న ఎగ్జిట్ పోల్స్ ఎన్నికల ఫలితాల రోజులలో కూడా పాటించాలని తెలియజేశారు. కౌంటింగ్‌కు ముందుగానీ, కౌంటింగ్ రోజు గాని, కౌంటింగ్ తర్వాత గాని ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ఠ భద్రత చర్యలు తీసుకుంటున్నామని, కౌంటింగ్ రోజు 144 సెక్షన్, 30 పోలీస్ అక్ట్ అమలులో ఉంటుందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోకి ఎటువంటి మొబైల్ ఫోన్స్ కానీ, ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ కానీ, పెన్ పేపర్ మొదలగు వాటిని అనుమతించరని తెలిపారు.

కౌంటింగ్ ముగిసిన తర్వాత ఎటువంటి ఊరేగింపులు, ర్యాలీలు చేయకూడదని, మందుగుండు సామాగ్రిని కాల్చకూడదని, ఎవరు కూడా గుంపులుగా ఉండకూడదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షిం చబోమని, ప్రజలందరూ సంయమనంతో వ్యవహరిస్తూ, శాంతి భద్రతల పరి రక్షణలో పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ సూచించారు.

ఎవరైనా

(మిగతా 2లో)

## గుంటూరులో హనుమత్ జయంతి వేడుకల్లో పాల్గొన్న విశాఖ శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివారు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హనుమత్ జయంతి సందర్భంగా విశాఖ శ్రీ శారద పీఠం ఉత్తరాధికారి శ్రీ స్వాత్మానందేంద్ర సరస్వతీ స్వామివారు గుంటూరు జిల్లాలో పర్యటించారు. పాత గుంటూరు లోని విశాఖ శ్రీ శారదా పీఠ పాలిత శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించారు. కమిటీ సభ్యులు స్వామివారికి ఘన స్వాగతం పలికారు. దేవస్థానం నిర్వహిస్తున్న హనుమత్ జయంతి మహోత్సవాలలో స్వామివారు పాల్గొన్నారు. అంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. 28వ తేదీ నుంచి నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలను ఈ రోజు జరిగిన మహా పూర్ణాహుతి కార్యాక్రమంతో ముగించారు. గుంటూరు పరిసర ప్రాంతాల్లో వీరాంజనేయ స్వామి ఆలయం ఎంతో విశిష్టత కలిగి ఉందని, ఇలాంటి ఆలయాన్ని హనుమత్ జయంతి రోజు దర్శించుకోడం ఎంతో

(మిగతా 2లో)

## (మొదటి పేజీ తరువాయిలు)

### సజావుగా ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహించాలి

ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా బందోబస్తు నిర్వహించాలని అన్నారు. కౌంటింగ్ కోసం భద్రత, బ్యారికేడింగ్ ఏర్పాట్లు ముందుగానే పరిశీలించుకొని, నిరంతరం నిఘా ఉంచాలన్నారు. కౌంటింగ్ ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమిషనర్ సిఎం. సాయికాంత్ వర్మ, అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి కె.మోహన్ కుమార్, రిటర్నింగ్ అధికారులు డి.హుస్సేన్ సాహెబ్,డి.అఖిల ఎస్.భాస్కర్ రెడ్డి, టి.సీతా రామమూర్తి, డి.లక్ష్మారెడ్డి, పి. శేషశైలజ, ఏపీఎస్పి, సిఆర్పిఎఫ్, ఏడీసీపీలు, ఏసీపీలు, తదితరులు పాల్గొన్నారు.

### ఏర్పేడు సీఎంఆర్ కర్మాగారంలో గ్యాస్ లీక్

విచారణ ప్రారంభించారు. విష వాయువు లీక్ అయ్యిందన్న సమాచారంతో స్థానిక గ్రామస్థులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు.

### ఆఫ్ఘన్ లో పడవ మునిగి 20 మంది మృతి

వివరాలను అందించలేదు. రక్షణ సిబ్బంది ఇతర మృతదేహాల కోసం వెతుకుతున్నారని చెప్పారు. గ్రామాలు మరియు స్థానిక మార్కెట్ల మధ్య ప్రయాణించడానికి స్థానికులు ఇక్కడ తయారు చేయబడిన పడవలను తరచుగా ఉపయోగిస్తూ ఉంటారు.

### జలదిగ్బంధంలో మణిపూర్ : ఐదుగురు మృతి

ప్రధాన మార్కెట్ ప్రాంతాలు (ఎంజీ అవెన్యూ, తంగల్ బజార్, పానా) ఇంకా నీటిలోనే ఉండగా, బిష్ణుపూర్ జిల్లాలోని నాంబోల్ వరదలకు ప్రభావితమైన జాబితాలో తాజాగా చేరింది. శుక్రవారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వినీత్ జోషితో కలిసి ముఖ్యమంత్రి ఎన్ బీరెన్ సింగ్ ఇంఫాల్ లోని వరద ప్రభావిత పానా బజార్ ను సందర్శించారు.

సిఎం బీరెన్ సింగ్ ట్వీట్ చేస్తూ " రెమాల్ తుఫాను తరువాత మణిపూర్‌లో వరద పరిస్థితి గురించి గౌరవనీయ హోం మంత్రి అమిత్ షా నుంచి నాకు ఫోన్ వచ్చింది. పరిస్థితిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన ఆయన.. ఈ క్లిష్ట సమయంలో కేంద్ర ప్రభుత్వం నుంచి సాధ్యమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఆయన అందించిన సహాయానికి, అచంచల నిబద్ధతకు మేం నిజంగా కృతజ్ఞులం. ఈ క్లిష్ట సమయంలో మణిపూర్ ప్రజలను ఆదుకున్న ప్రధాని మోడికి ధన్యవాదాలు. మృతుల కుటుంబాలకు రూ.2 లక్షలు, క్షతగాత్రులకు రూ.50 వేలు ఎక్స్ గ్రేషియా ప్రకటించడం రెమాల్ తుపాను బాధితులను ఆదుకోవాలన్న మీ అచంచల నిబద్ధతకు నిదర్శనం." అని పేర్కొన్నారు.

### కన్యాకుమారిలో ముగిసిన మోదీ ధ్యానం

ప్రారంభించారు మోదీ. ధ్యానం ముగింపు సందర్భంగా తిరువళ్లవార్ విగ్రహం పాదాలను నమస్కరించి పూలదండ వేశారు ప్రధాని. గతంలో కూడా కేదార్ నాథ్ ఆలయంలో ప్రధాని మోదీ ధ్యానం చేశారు. అయితే అప్పటితో పోలిస్తే ఇప్పుడు చేపట్టిన ధ్యానం సమయం ఎక్కువగా ఉంది.

## నర్సీపట్నంలో "శాంతి భద్రతల పరిరక్షణ అవగాహన సదస్సు"

ఎలక్షన్ కమిషన్ ఆదేశాలను మీరి వ్యవహరిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఎవరైనా విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేసిన, ఘర్షణలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇతర సమయాలలో నమోదు చేసే కేసులు కన్నా, ఎన్నికల సమయంలో నమోదు చేసే కేసుల యొక్క తీవ్రత ఎక్కువగా ఉంటుందన్నారు.

ఈ సమావేశంలో నర్సీపట్నం సబ్ డివిజన్ డి.ఎస్.పి జి.ఆర్.ఆర్. మోహన్, నర్సీపట్నం టౌన్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, నర్సీపట్నం రూరల్ ఇన్స్పెక్టర్ హరి, ఎస్సైలు సుధాకర్, ఉమామహేశ్వరరావు నర్సీపట్నం సబ్ డివిజన్ అధికారులు మండల రాజకీయ పార్టీల నేతలు పాల్గొన్నారు.

### గుంటూరులో హనుమత్ జయంతి వేడుకల్లో పాల్గొన్న విశాఖ శ్రీ శారదా పీఠం ఉత్తరాధికారి స్వాత్మానందేంద్ర సరస్వతి స్వామివారు

ఆనందంగా ఉందని స్వామివారు అన్నారు. ఈ ఆలయాన్ని సందర్శించిన వారందరికీ కష్టాలు అన్నీ తొలగిపోయి సకల శుభాలు కలుగుతాయని, ఇలాంటి క్షేత్రాలు మరింత అభివృద్ధి చెందాలని అన్నారు. అనంతరం భక్తులనుద్దేశించి అనుగ్రహ భాషణం చేసారు.

## పిఎం పాలెంలో ఘనంగా హనుమాన్ జయంతి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** హనుమాన్ జయంతి సందర్భంగా ఆరో వార్డు పీఎం పాలెం రెండో బస్టాప్ వద్ద గల అభయ ఆంజనేయస్వామి దేవాలయానికి గీతం విద్యా సంస్థల అధినేత ఉమ్మడి తెలుగుదేశం పార్టీ ఎంపీ అభ్యర్థి గౌరవనీయులు శ్రీ భరత్ విచ్చేసి పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమానికి స్వయంగా భక్తులకి అన్న ప్రసాదాన్ని వడ్డించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్ ఆలయ ట్రస్ట్ కొప్పాక రామకృష్ణ మరియు గారే గుర్నాథ్, పోతన రఘు రామకృష్ణ, సర్వ దేవుళ్ళు, బాబ్జి అలాగే జనసేన నాయకులు ఈ ఎన్ ఎస్ చంద్రరావు, సంతోష్ నాయుడు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

## బి.ఆర్.టి.ఎస్ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్-8 పరిధిలో అడవివరం నుండి గోసాల వరకు జరుగుచున్న బి ఆర్ టి ఎస్ రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన జోన్-8 పరిధిలోని అడవివరం నుండి పాత గోశాల వరకు రెండు కిలోమీటర్ల బి.ఆర్.టి.ఎస్ రోడ్డు విస్తరణ పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బి ఆర్ టి ఎస్ రోడ్డు విస్తరణ పనులు సకాలంలో పూర్తి చేయాలని, ముఖ్యంగా కాలువలు, కల్వర్టులుతో పాటు రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని, వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా అలాగే సింహాచలం దేవస్థానానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రోడ్డుపై దుమ్ము, ధూళి లేవకుండా ఎప్పటికప్పుడు రోడ్లను తడపాలని పర్యవేక్షక ఇంజనీరు వినయ్ కుమార్ ను జోనల్ కమిషనర్ హైమావతిని కమిషనర్ ఆదేశించారు.

ఈ పర్యటనలో జివిఎంసి కార్యనిర్వాహక ఇంజనీరు సుబ్బారావు, డి.సి.పి పద్మజ, ఏ.సి.పి రఘునాథ్, ఏ.ఎం.ఒ.హెచ్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాంగం

ఆదివారం 02-06-2024
క్రోధి నామ సంవత్సరము
ఉత్తరాయణం, వసంతరుతువు
వైశాఖమాసం

| | |
|---|---|
| తిథి | : బ. ఏకాదశి రా. 01.20 |
| నక్షత్రం | : రేవతి రా. 12.56 |
| వర్జ్యం | : ప. 01.47 ల 03.17 |

## ఈ ఎగ్జిట్ పోల్‌ను స్కూల్ ఆఫ్ పాలిటిక్స్ నిర్వహించింది

| Andhra Pradesh Assembly Exit Poll | | |
|---|---|---|
| Overall Figure | | |
| Alliance | Seats | Vote% |
| NDA | 118 - 130 | 51.9 - 54.3% |
| YSRCP | 45 - 56 | 42.4 - 44.8% |
| OTHERS | 0 | 2.7 - 4.5% |
| NDA set to win the two-thirds majority | | |
| Sample Size: 30,000, conducted on the day and a day after polling | | |

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** దేశవ్యాప్తంగా దాదాపు 2 మిలియన్ల నమూనాలతో భారతదేశపు అతిపెద్ద ఎగ్జిట్ పోల్ అభిప్రాయాన్ని మరియు ఎగ్జిట్ పోల్ సర్వేను వెల్లడించింది

స్కూల్ ఆఫ్ పాలిటిక్స్ CATI-ఆధారిత మరియు ఆల్-ఎనేబుల్డ్ ఒపీనియన్ మరియు ఎగ్జిట్ పోల్‌లను నిర్వహించింది. ప్రతి సర్వేలో నమూనా పరిమాణం ది3000 లోక్‌సభకు దేశవ్యాప్తంగా 2 మిలియన్ నమూనాల వరకు ఉంటుంది.

CATI-ఆధారిత మరియు విజయవంతమైన ఆల్-ఎనేబుల్డ్ పోల్ కలయిక యాక్సెసిబిలిటీని మెరుగు పరుస్తుంది, పరిమిత అక్షరాస్యతతో సహా విదేశీయుల జనాభా పాల్గొనడానికి వీలు కల్పిస్తుంది. అదనంగా, వాయిస్ ద్వారా నిజ-సమయ డేటా సేకరణ మరియు విశ్లేషణ సర్వే ప్రక్రియను వేగవంతం చేస్తుంది, వేగవంతమైన, నిజ-సమయ మరియు మరింత ఖచ్చితమైన ఫలితాలను అందిస్తుంది. అంతేకాకుండా, సూక్ష్మ స్పందనల విశ్లేషణ ఓటరు మనోభావాలను మరింత సమగ్రంగా అర్థం చేసుకోవడానికి దోహదపడుతుంది. అలాగే, వాయిస్ ద్వారా ప్రతిస్పందించే సౌలభ్యం సర్వే డేటాలో లోపాల సంభావ్యతను తగ్గించడానికి మాన్యువల్ ప్రయత్నాల అవసరాన్ని తొలగిస్తుంది. ఈ సర్వే చాలా తక్కువ టర్నరౌండ్ సమయాన్ని కలిగి ఉంది, అధిక పరిమాణంలో విభిన్న నమూనాలను కలిగి ఉంటుంది, ప్రతి దశలో తనిఖీలు మరియు బ్యాలెన్స్‌ల ద్వారా లోపాన్ని తగ్గిస్తుంది మరియు చాలా ప్రభావవంతమైన ఖర్చుతో వీటన్నింటికీ వివరణాత్మక జనాభా విశ్లేషణను అందిస్తుంది.

2019 నుండి, స్కూల్ ఆఫ్ పాలిటిక్స్ 90% ఎన్నికల ఫలితాలను ఖచ్చితంగా అంచనా వేసింది. గత ఏడాదిన్నర కాలంగా, గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ మరియు తెలంగాణతో సహా అనేక రాష్ట్రాలలో వారి సర్వేలు ఖచ్చితమైనవి.


# శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.




# కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:
**9393949347**

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి. స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179
Compli

# విశాఖ సమాచారమ్

ఆదివారం 02-06-2024


## వడమాల - జాంగ్రి మాల

యత్ర యత్ర రఘునాథ కీర్తనం తత్ర తత్ర కృతమస్తకాంజలిం ॥
వాష్పవారిపరిపూర్ణలోచనం మారుతిం నమత రాక్షసాంతకం ॥

ఒకసారి ఉత్తర భారతదేశం నుండి ఒక భక్తుడు మహాస్వామి వారి దర్శనానికి కంచి మఠానికి వచ్చాడు. అతను కొంచం సంకోచిస్తూ ఉన్నట్టు కనపడ్డాడు. మహాస్వామి వారు అతన్ని తన సందేహమేంటో అడగమన్నారు. అతను గొంతు సవరించుకొని ఆంజనేయస్వామి వారిని భారతదేశమంతటా ఆరాధిస్తారు కాని ఎందుకు దక్షిణ భారతంలో వడమాలలు వేస్తారు. ఉత్తర భారతంలో మమూలుగా జాంగ్రితో మాల చేసి వేస్తారు అన్నది అతని సందేహం. పైగా ఈ ప్రశ్నకు ఎవరూ సరైన సమాధానం ఇవ్వలేకపోయారని మహాస్వామి వారికి విన్నవించాడు.

మహాస్వామి వారు హనుమంతుని గురించి మాట్లాడడానికి చాలా ఆనందపడిపోయారు. పిల్లలు ఎప్పుడైనా తినడానికి మారాం చేస్తే తల్లి వారికి ఆకాశంలో ఉన్న చందమామని చూపిస్తూ అన్నం తినిపిస్తుంది. పిల్లలు ఆ చందమామని చూస్తూ ఆ చల్లని వెన్నెలని ఆస్వాదిస్తూ భోజనం ముగిస్తారు. అలాగే బాల హనుమంతుడు ఆకాశములో ప్రకాశిస్తూ ఉన్న సూర్యబింబం చూసి చాలా ముచ్చట పడ్డాడు. అంతటితో ఆగక ఆ సూర్యబింబాన్ని చేత్తో పట్టుకోవాలని ఆకాశంలోకి ఎగిరాడు.

అదే సమయంలో సూర్యున్ని మ్రింగాలని రాహువు కూడా వస్తున్నాడు. వారి పోరులో వాయుపుత్రుడైన హనుమంతుడు సులభంగా గెలిచాడు. హనుమంతుని పరాక్రమానికి మెచ్చిన రాహు దేవుడు ఎవరైతే నిన్ను మినుములతో చేసిన వంటకములతో పూజిస్తారో వారికి రాహు దోషము నుండి విముక్తి కలుగుతుంది మరియు రాహువు వారిని బాధించదు. ఆ చేసిన వంటకమును హారముగా కాని లేదా రాహు స్వరూపమైన పాముగా కాని చేసి హనుమంతునికి నివేదన చేయవలెను. రాహు గ్రహము యొక్క ఇష్ట ధాన్యము మినుములు కావున దానితో వండిన పదార్థము రాహువుకు అత్యంత ప్రీతిపాత్రము.

మహాస్వామి వారు హనుమంతునికి వడమాల ఎందుకు వేస్తారో వివరించి ఉత్తరాది వారు దక్షిణాది వారు ఎందుకు వేరేగా మాల సమర్పణం చేస్తారో వివరించారు.

దక్షిణాన ఉప్పు ఎక్కువగా తయారు చేస్తారు. ఉత్తరాన చెరుకును ఎక్కువగా పండిస్తారు. వడలు మినుములతో చేసి మంచి రుచి కొరకు ఉప్పు మరియు కారము అందులో కలుపుతారు. అందువల్ల దక్షిణాన వడమాలను వేయడం సాంప్రదాయం.

ఉత్తరభారతీయులు ఉప్పు కారం కంటే తీపిని ఎక్కువగా ఇష్టపడతారు. జాంగ్రి కూడా మినుములతో వండిన పదార్థమే కనుక రాహువు చెప్పినట్టు మినుములతో వండిన తీపి వంటకాన్ని వారు మాల రూపములో హనుమంతునికి నివేదిస్తారు.

ఈ విషయమును విన్న అక్కడి వారు మరియు ఈ అనుమానాన్ని వ్యక్తపరచిన ఆ ఉత్తరభారతీయుడు పరమానందముతో మహాస్వామి వారి పాదములపై పడి ప్రణమిల్లారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

(1) ప్రకటన నెం. eT-WAT-SOUTH-14-2024, తేదీ. 20.05.2024

పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు/ట్రాక్/వాల్తేరు వారి పరిధిలోని మెయిన్ లైను పైన దువ్వాడ (IN) కోరుకొండ (EX) మరియు విశాఖపట్నం (EX)-గోపాలపట్నం స్టేషన్ మధ్య సెక్షన్ నందు సివిల్ జోనల్ పనులు 30.06.2025 కాలం ముగిసే వరకు నిర్వర్తించుట.

సుమారు పని విలువ: ₹ 1,93,87,037.70, బయానా: ₹ 2,46,900/-

(2) ప్రకటన నెం. eT-WAT-SOUTH-15-2024, తేదీ. 20.05.2024

పని పేరు: అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరు (మార్షలింగ్ యార్డు)/వాల్తేరు వారి పరిధిలోని మార్షలింగ్ యార్డు, VSKP సెక్షన్ నందు 30.06.2025 (2024-25) కాలం ముగిసే వరకు సివిల్ జోనల్ పనులు.

సుమారు పని విలువ: ₹ 78,88,586.10, బయానా: ₹ 1,57,800/-

పని పూర్తి చేయు కాలం: (రెండు టెండర్లు కొరకు) 30.06.2024

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: (రెండు టెండర్లకు) 13.06.2024న 1500 గంటలు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికీ అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 10 (పది) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజర్ (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-169/P/24-25


# వేడుకగా హనుమజ్జయంతి



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): హనుమజ్జయంతి వేడుకలు భీమిలి తగరపువలస గ్రామీణ ప్రాంతాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. చిట్టివలస జ్యూట్ రామాలయ గ్రూప్ దేవాలయం, సంతపేట రామాలయం తగరపువలస మెయిన్ రోడ్ రామాలయం, భీమిలి దాసాంజనేయ స్వామి దేవాలయం, స్మిత్ వీధి సీతారామ చంద్ర ఆలయం కృష్ణం రాజుపేట సీతారమ ఆలయం తదితర దేవాలయాల్లో భక్తుల సమక్షం లో హనుమజ్జయంతి జరిగింది. చిట్టివలస రామాలయ గ్రూప్ దేవాలయ ప్రాంగణంలో గల పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయం లో తెల్లవారు ఝాముననే అర్చకులు ఆకెళ్ళ భాగ్యరాజ్ శర్మ, ఆకెళ్ళ రవి గణేష్ శర్మ లు స్వామి వారికి, సింధూర, భూర్జ పత్రాలతో పూజలు చేసి, పంచామృతాలు, ఫాలరసాలతో అభిషేకించి సహస్రనామార్చన చేసారు. పాల్గొన్న భక్తుల పేరిట పూజలు చేసారు. అనంతరం రామ గాయత్రి హోమం చేపట్టారు. మధ్యాహ్నం దేవాలయ ప్రాంగణంలో 3 వేల మందికి అన్నసమారాదన చేపట్టారు. సాయంత్రం స్వామి వారి ఉత్సవ మూర్తి ని ప్రత్యేక రథం లో ఉంచి పుర వీధుల్లో రాధాయాత్ర చేపట్టారు. దీనిలో పాల్గొన్న భక్తులు జై శ్రీరామ్, జై హనుమాన్ అనే నినాదాలతో పురవీధులు పులకించిపోయాయి.

**భీమిలిలో:** స్థానిక పెద్ద బజారు లో గల సీతారామ లక్ష్మణ సహిత దాసాంజనేయ స్వామి దేవాలయం లో అర్చకులు వంశీ మోహన చిన్న కృష్ణమాచార్యులు తెల్లవారు ఝాముననే స్వామి వారికి 108 నారికేళములతోను, పంచామృత, ఫలరసాలతో అభిషేకములు, సింధూర, భూర్జ పత్రాలతో సహస్రనామ పూజలు చేసారు. ఈ సందర్భంగా స్వామి వారికి వాడమాల అప్పాల మాల, భూర్జ పత్రాల మాలలు వేసి సుందరంగా అలంకరించారు. మధ్యాహ్నం నారాయణ సేవ, సాయంత్రం దేవాలయ ప్రాంగణం లో శ్రీరామ నామ సంకీర్తన,హనుమాన్ చాలీసా అనంతరం హనుమత్ వైభవం పై పురాణ ప్రవచనం జరిగింది.


**VASTU HOUSING FINANCE**

**వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్**

యూనిట్ 203 & 204, 2వ అంతస్తు, "A" వింగ్, నవభారత్ ఎస్టేట్, జకారియా బందర్ రోడ్, సెవ్రి (పశ్చిమ), ముంబై 400015. మహారాష్ట్ర. CIN నంబర్: U65922MH2005PLC272501

**పొజెషన్ (స్వాధీనం) నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, దిగువ సంతకం చేసిన వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి యొక్క అధీకృత అధికారి వారు సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్షన్ 13 (12) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 9 తో కలిపి చదువుకునేలా లభించిన అధికారములను వినియోగిస్తూ, దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు వారు చెల్లించవలసిన మొత్తం ఈ నోటీసు అందుకున్న 60 దినముల లోగా తిరిగి చెల్లించవలసిందిగా కోరడమైనది. ఋణ గ్రహీతలు సదరు మొత్తం చెల్లించుటలో విఫలమైన కారణంగా పైన పేర్కొనబడిన చట్టం యందలి సెక్షన్ 13(4) ను రూల్స్ యందలి 9వ రూల్ ద్వారా చదువుకొనబడేలా తమకు సంక్రమించిన అధికారముల ద్వారా దిగువ తెలుపబడిన ఆస్తిని స్వాధీనం చేసుకొనియున్నారు.

ఋణ గ్రహీత మరియు హామీ దారు స్పష్టముగా మరియు ప్రజానీకం అందరికీ హెచ్చరించునది ఏమనగా దిగువ తెలుపబడిన ఆస్తిని ఎవ్వరూ ఏ రకంగానూ కొనుటకు లేదా ఇతరత్ర వ్యవహారములకు పాల్పడవద్దని, ఒక వేళ అట్లు జరిగినచో సదరు లావాదేవీలు వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్ వారికి చెందవలసిన మొత్తమునకు, వడ్డీలకు మరియు ఇతర ఖర్చులకు లోబడి యుండునని తెలియజేయడమైనది.

| క్ర సం. | ఋణగ్రహీత పేరు, సహ ఋణగ్రహీత మరియు లోన్ నం. | తేదీ మరియు డిమాండ్ నోటీసు యొక్క మొత్తము. | ఆస్తి యొక్క వివరణ | తేదీ మరియు స్వాధీన పద్ధతి |
|---|---|---|---|---|
| 1 | నూకరాజు పోతులూరి, రాజేశ్వరి పోతులూరి హెచ్ఎల్0000000091590 | 20-జనవరి-24/ రూ.2241527/- ప్రకారం 16-జనవరి-24 | D.No. 6-79-2B/4a, Sy No. 72/4, చినగంట్యాడ గ్రామం, గాజువాక మండలం G.v.m.c పరిధి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్, 530026 మరియు 54.05 చ.గ.ల కొలత. | 29-05-2024న సింబాలిక్ పొజెషన్ తీసుకొనబడినది |

తేదీ : 02.06.2024
స్థలం: విశాఖపట్నం

అధీకృత అధికారి,
వాస్తు హౌసింగ్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్


## నేత్రపర్వంగా సింహాచలేశుని కళ్యాణం



సింహాచలం, (విశాఖ సమాచారమ్): శ్రీశ్రీశ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండపంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామాలతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమ శాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## రాజకీయ జీవితం ఇచ్చిన భీమిలి వాసుల ఋణం తీర్చుకోలేను : గంటా నూకరాజు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): తనకు రాజకీయ జీవితం అందించిన భీమిలి ప్రజల రుణాన్ని ఎన్నటికీ తీర్చుకోలేనని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో పార్టీ నాయకులు గంటా నూకరాజు 54వ జన్మదిన వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు మారోజు సత్య ప్రసాద్ నూకరాజుకు శాలువ కప్పి వేడుకలు ప్రారంభించారు. నూకరాజుచే కేక్‌ను కత్తిరింప జేసి కార్యకర్తలకు మిఠాయిలను పంచిపెట్టారు. కార్యక్రమంలో జీవీఎంసీ 3వ డివిజన్ కార్పొరేటర్ గంటా అప్పలకొండ, 3వ డివిజన్ పార్టీ కార్యదర్శి నరేంద్ర కుమార్ నాయకులు చురకల రమణ, తమ్మిన సూరిబాబు, కారి అప్పారావు, మారోజు సంజీవ్ కుమార్, కాసరపు నాగరాజు, సంకురుభుక్త జోగారావు అప్పికొండ నూకరాజు, కంచర్ల కామేష్ జి పోలిరాజు, పి లక్ష్మీకుమారి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సీసాలు స్వాధీనం వ్యక్తి పై కేసు



భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): అక్రమం గా మద్యం కలిగి ఉన్నాడన్న సమాచారం మేరకు ఎస్ఈబి పోలీస్ లో మద్యం సీసాలను స్వాధీనం చేసికొని వ్యక్తి పై కేసు నమోదు చేసారు. వివరాలు ఇలా ఉన్నాయి. భీమిలి మండలం రాజుల తాళ్ళవలస గ్రామం లో ఏ శ్రీను అనే వ్యక్తి అనుమతులు లేకుండా అక్రమం గా మద్యం సీసాలు కలిగి ఉన్నాడనే సమాచారం మేరకు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో భీమిలి ఎస్ ఐ నాయుడు సిబ్బంది తో కలిసి శుక్రవారం ఆర్ తాళ్ళవలస వెళ్లి శ్రీను వద్ద నుండి 180 మిల్లీ లీటర్లు గల 11మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని అతని పై కేసు నమోదు చేశారు.



# జాలాది విజయకు మాతృవియోగం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ తెలుగు రచయిత కీర్తిశేషులు కళాప్రపూర్ణ జాలాది రాజారావు గారి సతీమణి, సమాజ్వాద్ పార్టీ విశాఖపట్నం పార్లమెంట్ అభ్యర్థి డా॥ జాలాది విజయ గారి మాతృమూర్తి జాలాది ఆగ్నేశమ్మ శనివారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె విశాఖలోని సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మధ్యాహ్నం సుమారు 3 గంటల ప్రాంతంలో తుది శ్వాస విడిచారు. జాలాదిగా పేరుగాంచిన జాలాది రాజారావు 275 సినిమాల్లో 1700కు పైగా పాటలను రచించారు. సినీ గేయ రచయితగా ఆయన ప్రయాణంలో జాలాది ఆగ్నేశమ్మ ప్రముఖ పాత్ర పోషించారు. ఆమె మృతి పట్ల పలువురు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు, కళాకారులు, అభిమానులు సంతాపం తెలియజేశారు.

# కౌంటింగ్ సజావుగా సక్రమంగా నిర్వహించండి



పాడేరు, (విశాఖ సమాచారమ్): ఈ నెల 4న జరగనున్న కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారులు అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని, స్ట్రాంగ్ రూముల సీలు తీసిన దగ్గర నుండి ప్రతి అంశ0 వీడియో చిత్రీకరణ జరగాలని, జిల్లా ఎన్నికల అధికారి, కలక్టర్ ఎం. విజయ సునీత ఆదేశించారు. శనివారం కలక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాలులో మూడు నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలక్టర్ మాట్లాడుతూ ఆయా నియోజక వర్గాలకు అందిన ఫారం 18 (కౌంటింగ్ ఏజెంట్ల నియామకం) గుర్చి ఆరా తీసారు. వారికి గుర్తింపు కార్డులను జారీ చేయాలని, ప్రతి కేటగిరీలో గుర్తుపట్టే విధంగా ప్రత్యేక డ్రెస్ కోడ్ ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. కౌంటింగ్ సిబ్బంది, ఏజంట్లు ఎవ్వరికీ మొబైల్స్ గాని, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు గాని తీసుకువేల్లెందుకు అనుమతి లేదని స్పష్టం చేశారు. అరకు, పాడేరు అసెంబ్లీ నియోజకవర్గాలకు, అరకు పార్లమెంటుకు సంబంధించి అరకు, పాడేరు సెగ్మెంట్ల కౌంటింగ్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేయడం జరిగిందని అదేవిధంగా రంపచోడవరం నియోజకవర్గం మరియు అరకు పార్లమెంట్ సెగ్మెంట్ కు సంబంధించి రంపచోడవరం జూనియర్ కళాశాలలో కౌంటింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

అరకులో 1,74588 మంది, పాడేరులో 1,58,757 మంది రంపచోడవరంలో 2,08,025 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. అరకులో 304, పోలింగ్ కేంద్రాల ఓట్ల లెక్కింపుకు 14 టేబుల్స్, పాడేరులో 318 పోలింగ్ కేంద్రాల ఓట్ల లెక్కింపుకు 14 టేబుల్స్ , రంపచోడవరంలో 399 పోలింగ్ కేంద్రాలకు సంబంధించి ఓట్ల లెక్కింపుకు వరసగా 20 టేబుల్స్ ఏర్పాటు చేయడం జరిగినందున అరకులో 22 రౌండ్ల లెక్కింపు ఉంటుందని, పాడేరులో 23రౌండ్లు, రంపచోడవరంలో రౌండుకు 20 రౌండ్లు లెక్కింపు ఉంటుందని వివరించారు. ముందుగా పోస్టల్ బ్యాలేట్ల లెక్కింపు జరుగుతుందని అరకులో 3492, పాడేరులో 2546, రంపచోదవారంలో 4123 కలిపి మొత్తం 10,161 పోస్టల్ బ్యాలేట్లతో పాటు అప్పటివరకు అందిన సర్వీసు ఓట్లను లెక్కించడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు 113 మంది నుంచి సర్వీస్ ఓట్లు చేరాయన్నారు. కౌంటింగ్ లో సమస్యలు తలెత్తడానికి గల అవకాశాలను, పరిష్కారాలను కలక్టర్ ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.

స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ హాల్స్ తనిఖీ చేసి సూచించిన అంశాల ప్రగతిపై సమీక్షించిన కలెక్టర్ ఆదివారం నాటికి అన్ని పనులు పూర్తీ చేసి కౌంటింగ్ కు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఇప్పటికే కౌంటింగ్ సిబ్బందికి శిక్షణలు ఇవ్వడం జరిగిందని, ఆదివారం రెండవ విడత ర్యాండమైజేషణ్ ద్వారా నియోజకవర్గాన్ని కేటాయించడం జరుగుతుందని, నాల్గవ తేదీ ఉదయం ఐదు గంటలకు మూడవ ర్యాండమైజేషణ్ ద్వారా టేబుల్స్ కేటాయించడం జరుగుతుందని స్పష్టం చేసారు.

ర్యాండమైజేషణ్ ద్వారా ఎంపికైన కౌంటింగ్ సిబ్బందిని అరకు, పాడేరు నుండి రంపచోడవరంకు, రంపచోడవరం నుండి పాడేరు, అరకుకు తరలించడానికి అవసరమైన బస్సులను ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని ఆర్టిసి అధికారులను, కౌంటింగ్ కేంద్రాల వద్ద బయో టాయిలెట్లను ఏర్పాటు చేయాలని, డిపిఓను, అంబులెన్స్, వైద్య శిభిరాలు ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులను, నిరంతర విద్యుత్ సరఫరా, జనరేటర్ ఏర్పాటు చేయాలని ఇపిడిసిఎల్ అధికారులను, అగ్నిమాపక పరికరాలు, శకటం ఏర్పాటు చేయాలని అగ్నిమాపక అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

పోలీసు సూపరింటెండెంట్ తుహిన్ సిన్హా మాట్లాడుతూ పాడేరు, అరకు కౌంటింగ్ కేంద్రాలకు వెళ్ళాల్సిన సిబ్బంది, ఏజంట్లు కలుసుకునే అవకాశం లేదని ఎవరికి కేటాయించిన మార్గంలో వారు మాత్రమె వెళ్లాలని సూచించారు. పాడేరు నియోజకవర్గం కౌంటింగ్ కేంద్రాలకు వెళ్ళే పోటీలో ఉన్న అభ్యర్థులు, ఏజంట్లకు జూనియర్ కళాశాల మైదానంలో పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ నుండి వంద మీటర్ల పరిధిలో గల డిగ్రీ కళాశాల ఆర్చ్ వరకు వాహనములలో తరలిస్తామని అక్కడ నుండి సిబ్బంది, ఏజంట్లు వారికీ కేటాయించిన గ్యాంగ్ వే మార్గాల ద్వారా ప్రవేశించాలని తెలిపారు. అదేవిధంగా అరకు కౌంటింగ్ కేంద్రానికి ఎంపిడిఓ కార్యాలయం దగ్గరలో గల టిటిడి కళ్యాణ మండపంలో పోటీలో ఉన్న అభ్యర్థులు, ఏజంట్లకు పార్కింగ్ ఏర్పాటు చేయడం జరిగిందని అక్కడ నుండి వంద మీటర్ల పరిధిలో కౌంటింగ్ కేంద్రము ఉన్నందున అక్కడ నుండి సిబ్బంది, ఏజంట్లు వారికీ కేటాయించిన గ్యాంగ్ వే మార్గాల ద్వారా ప్రవేశించాలని తెలిపారు. మూడంచెల భద్రతా చర్యలు చేపట్టడం జరిగిందని, వంద మీటర్ల ఫరిధిలో గుర్తింపు కార్డు తనిఖీ చేసి మాత్రమె కౌంటింగ్ కేంద్రానికి పంపించడం జరుగుతుందని, రెండవ దశలో గ్యాంగ్ వే లకు పంపించే ముందు మెటల్ డిటెక్టర్ తనిఖీ ఉంటుందని, ఎటువంటి ఎలక్ట్రానిక్ డివైజ్లు, మొబైల్స్ అనుమతించేది లేదని స్పష్టం చేసారు. మూడవ దశలో సిఆర్పిఎఫ్ భద్రత ఉంటుందని తెలిపారు.

ఈ సమావేశంలో పాడేరు, అరకు రిటర్నింగ్ ఆహికారులు జేసి భావన వశిష్ట్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్, వి. చైతన్య, డి.ఆర్.ఓ బి.పద్మావతి, అదనపు ఎస్పీ ధీరజ్, జిల్లా అధికారులు, రంపచోడవరం నుండి వర్చువల్ విధానంలో రిటర్నింగ్ అధికారి సబ్ కలక్టర్ ఎస్. ప్రశాంత్ కుమార్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గనోరే, ఆయా నియోజక వర్గాల సహాయ రిటర్నింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ డ్రింక్స్ కిడ్నీలో రాళ్లను తొలగించటమే కాకుండా.. వాటిని శుభపరుస్తాయి కూడా!



కిడ్నీ లేదా మూత్రపిండాలు మన శరీరంలో అతి ముఖ్యమైన అవయవం. కిడ్నీలు మన శరీరంలో ఎన్నో పనులను పూర్తి చేయడంలో సహాయపడతాయి. శరీర విధులనిర్వహణలో కీలక పాత్ర పోషిస్తాయి కావున కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవడం ఎంతో ముఖ్యం. ఆరోగ్యకరమైన డైట్ తో పాటు తగిన పరిమాణంలో నీటిని తాగడం ద్వారా కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చు. తగినంత నీటిని తాగడం ద్వారా కిడ్నీలు దెబ్బ తినే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చు. అంతేకా కుండా కిడ్నీలను ఆరోగ్యంగా ఉంచుకోవ డానికి కిడ్నీలను డిటాక్స్ చేసుకోవడం చాలా అవసరం. కొన్ని ప్రత్యేకమైన డీటాక్స్ డ్రింక్స్ ను మీ డైట్ లో కలుపుకోవటం ద్వారా కిడ్నీల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. కిడ్నీలను ఏ విధంగా డిటాక్స్ చేయాలో తెలుసుకుందాం.

**కిడ్నీ డిటాక్స్ డ్రింక్స్..**

**యాపిల్ వెనిగర్ తో చేసే డ్రింక్**

యాపిల్ సైడర్ వెనిగర్‌లో ఉండే యాంటీ-ఆక్సిడెంట్లు మరియు సిట్రిక్ యాసిడ్ కిడ్నీలో రాళ్లను కరిగించడంతో పాటు.. టాక్సిన్స్‌ను తొలగించడంలో కూడా సహాయపడుతుంది. అంతేకాకుండా దీని సహాయంతో ఒక డిటాక్స్ డ్రింక్ తయారు చేసుకోవచ్చు, దీన్ని తయారు చేయడానికి ఒక గ్లాసు గోరువెచ్చని నీటిలో ఒక చెంచా ఆపిల్ సైడర్ వెనిగర్ కలిపి.. రోజూ తాగడం ద్వారా కిడ్నీలను డిటాక్స్‌పై చేసుకోవచ్చు.

**దానిమ్మ జ్యూస్..** దానిమ్మలో తగిన పరిమాణంలో పొటాషియం ఉంటుంది. ఇది కిడ్నీలో రాళ్ల సమస్యని తగ్గించడంలో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా ఇందులో ఉండే ఎన్నో గుణాలు కిడ్నీలో రాళ్ల తయారీని కూడా ఆపుతుంది. కావున రోజూ తాజా దానిమ్మ జ్యూస్ ని తాగడం కిడ్నీలకు ఎంతో ఉపయోగకరం.

**బీట్ రూట్ జ్యూస్..** బీట్ రూట్ జ్యూస్ లో బీటైన్ ఉంటుంది, ఇది చాలా ప్రయోజనకరమైన ఫైటోకెమికల్. ఇందులో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి. కావున రోజు బీట్ రూట్ జ్యూస్ తాగడం ద్వారా కిడ్నీలు డిటాక్స్ అవ్వడంతో పాటు కిడ్నీల్లో రాళ్ల ఏర్పడే ప్రమాదం కూడా తగ్గుతుంది.

## బంగాళదుంప కుర్మాను సింపుల్‌గా ఎలా తయారు చేయాలి?



ఈరోజు మీ ఇంట్లో చపాతీ తయారు చేయబోతున్నారా? ఏ సైడ్ డిష్ తయారు చేయాలని ఆలోచిస్తున్నారా? మీ ఇంట్లో వాళ్ళకి బంగాళ దుంపలు అంటే చాలా ఇష్టమా? అయితే బంగాళ దుంపతో కుర్మాను తయారు చేయండి. ఇప్పటి వరకు మీరు బంగాళదుంప కురుమను ఇంట్లోనే చేసి ఉండవచ్చు.

అయితే ఈ బంగాళాదుంప కుర్మాను కొబ్బరి, కొన్ని మసాలా దినుసులతో పాటు తయారుచేస్తే కొద్దిగా భిన్నమైన రుచిని కలిగి ఉంటుంది. ప్రధానంగా ఈ కుర్మా చపాతీకే కాదు నాన్, పూరీ, రైస్, బిర్యానీ, పులావ్ వంటి వెరైటీ వంటలతో కూడా అద్భుతంగా ఉంటుంది.

**అవసరమైనవి:** బంగాళదుంప - 4, నూనె - 1 టేబుల్ స్పూన్, జీలకర్ర - 1/2 tsp, సోంపు - 1 టేబుల్ స్పూన్, కొత్తిమీర - 1 1/2 tsp, మిరియాలు - 6, దాల్చిన చెక్క - 1/2 అంగుళం, వెల్లుల్లి - 2 రెబ్బలు (సన్నగా తరిగినవి), అల్లం - 1/2 అంగుళాలు (తురిమినది), ఉల్లిపాయ - 1 (తరిగినది), మిరియాల పొడి - 1/2 tsp, పసుపు పొడి - 1/4 tsp, గరం మసాలా - 1/2 tsp, టొమాటో పేస్ట్ - 1 1/2 టేబుల్ స్పూన్, కొబ్బరి తురుము - 1 1/4 కప్పు, జీడిపప్పు - 6-8 (వెచ్చని నీటిలో నానబెట్టి), ఉప్పు - రుచి ప్రకారం, కొత్తిమీర - 1 టేబుల్ స్పూన్ (తరిగిన).

**రెసిపీ తయారీ:** ముందుగా బంగాళదుంపలను కుక్కర్‌లో వేసి 3 విజిల్స్ వచ్చేవరకు ఉడికించి, తర్వాత బంగాళదుంపలను తొక్క తీసి, కత్తితో ముక్కలుగా కోసి పక్కన పెట్టుకోవాలి.

తర్వాత మిక్సీ జార్‌లో కొబ్బరి, కొత్తిమీర, సోంపు, బెరడు, మిరియాలు, నానబెట్టిన జీడిపప్పు వేసి కొద్దిగా నీళ్లు పోసి బాగా గ్రైండ్ చేసి పక్కన పెట్టుకోవాలి.

తర్వాత ఓవెన్‌లో కడాయి పెట్టి అందులో నూనె పోసి వేడయ్యాక అందులో జీలకర్ర వేసి తాలింపు వేయాలి.

తర్వాత తురిమిన అల్లం, వెల్లుల్లి ముక్కలు వేసి ఒక నిమిషం పాటు వేయించాలి.

తర్వాత తరిగిన ఉల్లిపాయ ముక్కలు వేసి బంగారు రంగు వచ్చేవరకు వేయించి, తర్వాత టొమాటో పేస్ట్ వేసి, కొన్ని నీళ్ళు పోసి కలుపుతూ 3 నిమిషాలు ఉడికించాలి.

తర్వాత దానికి కారం, పసుపు, గరం మసాలా వేసి బాగా కలిపి, తక్కువ మంట మీద ఉంచి పచ్చి వాసన పోయే వరకు వేయించాలి.

తర్వాత రుబ్బిన కొబ్బరి ముద్ద వేసి కలపాలి, 1/2 కప్పు లేదా అవసరమైనంత నీరు పోసి మీడియం మంట మీద ఉంచి 2 నిమిషాలు మరిగించాలి.

తర్వాత ఉడకబెట్టి ముక్కలు చేసిన బంగాళదుంపలు వేసి కలిపి 2 నిమిషాలు ఉడకబెట్టి కొత్తిమీర చల్లితే బంగాళదుంప కూర్మా రెడీ.

# రోజూ ఈ పౌడర్ ఒక స్పూన్ తింటే జుట్టు, చర్మం ఆరోగ్యంగా ఉంటాయ్



మీరు మచ్చలేని, మృదువైన చర్మం ఆరోగ్యకరమైన, ఒత్తైన జుట్టు కావాలని కోరుకుంటున్నారా? అయితే, బయోటిన్ మీకు ఎంతగానో సహాయపడుతుంది. బయోటిన్ అనేది బి-కాంప్లెక్స్ విటమిన్, దీనిని విటమిన్ హెచ్ అని కూడా పిలుస్తారు. ఇది అమైనో యాసిడ్స్, ఫ్యాటీ యాసిడ్స్ జీవన క్రియల్లో తోడ్పడుతుంది. బయోటిన్ చర్మం, జుట్టు ఆరోగ్యానికి చాలా అవసరం. బయోటిన్ హెయిర్ ఫోలికల్స్‌ను బలోపేతం చేయడానికి, జుట్టు రాలడాన్ని తగ్గించడానికి, పెళుసుగా ఉండే గోళ్లను నివారించడానికి, ప్రకాశవంతమైన చర్మాన్ని అందించడానికి సహాయపడుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి.

**చర్మానికి బయోటిన్ ప్రయోజనాలు**

బయోటిన్ చర్మం శ్లేష్మ పొరలను నిర్వహించడానికి సహాయ పడుతుంది. శరీరంలో విటమిన్ హెచ్ లోపం మీ శరీరంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. బయోటిన్ లోపం కారణంగా చర్మం ఎర్రబడటం, పొలుసులు, దద్దుర్లు కనిపించవచ్చు. శరీర జీవక్రియను మెరుగుపరచడానికి బయోటిన్ అవసరం. చర్మ సమస్యలు దూరం చేయడానికి, మృదువుగా ఉంచడానికి బయోటిన్ తోడ్పుతుంది.

**జుట్టుకు బయోటిన్ ప్రయోజనాలు**

బయోటిన్ లోపం కారణంగా జుట్టు రాలే అవకాశం ఉందని అధ్యయనాలు చెబుతున్నాయి. దీన్ని మీ డైట్‌లో చేర్చుకోవడం వల్ల జుట్టు రాలడాన్ని నియంత్రించవచ్చు, హెయిర్ గ్రోత్‌ను ప్రోత్సహిస్తుంది. బయోటిన్ లోపం దూరం చేయడానికి చేపలు, మాంసం, సోయాచిక్కుడు, టొమాటో, పాలు, గింజలు, కాయగూరలు మీ డైట్‌లో చేర్చుకోండి. మీ చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని రక్షించుకోవడానికి బయోటిన్ పౌడర్‌ను ఇంట్లోనే ఎలా తయారు చేసుకోవాలో చూద్దాం.

**ఇలా తయారు చేసుకోండి**

బాదం - 1 కప్పు, వాల్‌నట్స్ - 1 కప్పు, జీడిపప్పు - అరకప్పు, వేరుశెనగ - 2 టేబుల్ స్పూన్లు, నువ్వులు - 1 టేబుల్ స్పూన్, చియా సీడ్స్ - 2 టేబుల్ స్పూన్లు, అవిసె గింజలు - అర కప్పు, గుమ్మడి గింజలు - 1 కప్పు, పచ్చకాయ గింజలు - అర కప్పు.

మీడియం మంట మీద పాన్ వేడి చేసి అందులో అన్ని గింజలు. వీటిని చిన్నమంట మీద.. 7 నిమిషాల పాటు వేయించుకోండి. ఆ తర్వాత వాటిని పక్కన పెట్టి, వాటిని చల్లార్చండి. ఈ గింజలను బ్లెండర్‌లో వేసి మెత్తగా పౌడర్‌గా తయారు చేయండి. ఈ పొడిని ఎయిర్ టైట్ కంటైనర్‌లో వేసుకుని స్టోర్ చేసుకోండి. మీ శరీర.. బయోటిన్ అవసరాన్ని తీర్చడానికి ప్రతిరోజూ ఈ పొడిని ఒక స్పూన్ తినండి చాలు.

**వాల్‌నట్స్ పిగ్మెంటేషన్‌ను దూరం చేస్తాయి**

వాల్‌నట్స్‌లో విటమిన్ బి5, ఈ వంటి పోషకాలు ఉంటాయి, ఇవి పిగ్మెంటేషన్, నల్ల మచ్చలను తేలికగా దూరం చేస్తాయి. చర్మాన్ని కాంతివంతంగా ఉంచుతాయి. పోషకాలతో నిండిన వాల్‌నట్స్ చర్మాన్ని ఆరోగ్యవంతంగా ఉంచడానికి తోడ్పడతాయి. వాల్‌నట్స్, బాదం హైపర్‌పిగ్మెంటేషన్‌ను తగ్గించి.. చర్మం మెరుపును కాపాడతాయి.

**జుట్టు, చర్మం కోసం బాదం**

పోషకాల పవర్‌హౌస్, బాదంపప్పులో కాపర్ మెండుగా ఉంటుంది. ఇది చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని రక్షించడానికి తోడ్పడుతుంది. బాదంలోని లినోలెయిక్ యాసిడ్ చర్మం పొడిబారకుండా నిరోధించే ముఖ్యమైన ఫ్యాటీ యాసిడ్. ఇది




చర్మం కణాలను ఫ్రీ రాడికల్స్ డ్యామేజ్ చేయకుండా కాపాడుతుంది. ఇది చర్మ సమస్యలను దూరం చేస్తుంది. బాదంలోని విటమిన్ ఇ జుట్టును ఆరోగ్యంగా ఉంచుతుంది.

**చియా సీడ్స్ కొల్లాజెన్ ఉత్పత్తిని పెంచుతాయి**

చియా సీడ్స్ కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. కొల్లాజెన్ చర్మం, జుట్టు ఆరోగ్యాన్ని రక్షించే.. ముఖ్యమైన ప్రొటీన్. కొల్లాజెన్ లోపం వల్ల చర్మం పగిలిపోవడం, జుట్టు రాలడం వంటి సమస్యలు ఎదురవుతాయి. చియా సీడ్స్ స్కిన్‌ను హైడ్రేట్‌గా ఉంచుతాయి.

**గుమ్మడి గింజల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి**

సూర్యరశ్మికి ఎక్కువ సేపు ఎక్స్‌పోజ్ అవ్వడం వల్ల చర్మం, జుట్టు సమస్యలు ఎక్కువగా వస్తూ ఉంటాయి. గుమ్మడి గింజల్లోని యాంటీఆక్సిడెంట్లు.. ఫ్రీరాడికల్స్ నుంచి చర్మాన్ని రక్షించడానికి సహాయపడతాయి. గుమ్మడికాయ గింజల్లో ఉండే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్‌లు జుట్టును బలోపేతం చేయడంలో, జుట్టు నిర్మాణాన్ని మెరుగుపరచడంలో ప్రభావవంతంగా ఉంటాయి.

# భూమ్మీద అత్యంత స్వచ్ఛమైన తినే ఆహారం ఏంటో తెలుసా?



తినటానికి ప్రపంచంలో ఎన్నో రకాల ఆహార పదార్థాలు ఉన్నాయి. ప్రజలు ఆహారంగా పండ్లు, కూరగాయలు, మాంసం, గుడ్లు, అన్నం వంటి ఆహారాలను భోజనంలో చేర్చుకుంటారు.కానీ భూమి మీద స్వచ్ఛమైన ఆహారం ఏది అని ఎప్పుడైనా ఆలోచించారా? కొంత మంది పండ్లు, కూరగాయలు స్వచ్ఛమైనవిగా భావిస్తుంటారు. కానీ అది నిజం కాదు ప్రపంచంలో అన్నిటికంటే శుద్ధమైన ఆహార పదార్థం చాలా మంది వారి వంటల్లో ఉపయోగిస్తారు. ఇపుడు దాని గురించి తెలుసుకుందాం.

**భూమి పైన శుద్ధమైన ఆహరం నెయ్యి**

బీబీసీ నివేదిక ప్రకారం భూమిపై అత్యంత స్వచ్ఛమైన ఆహారం 'నెయ్యి'. కొంతమంది నెయ్యిని ఆరోగ్యానికి హానికరంగా భావిస్తారు. కానీ వేలాది సంవత్సరాలుగా నెయ్యి ఆహారంలో ముఖ్యమైన భాగంగా మారింది. కానీ కొన్ని దశాబ్దాలుగా నెయ్యిలోని శాచురేటెడ్ కొవ్వు ఆరోగ్యానికి మంచిది కాదు అని నమ్ముతారు. కానీ ఇప్పుడు శాచురేటెడ్ కొవ్వు గురించి ప్రజల ఆలోచన మారడం వల్ల, భారతీయుల నెయ్యిపై అభిప్రాయం మారుతూ వస్తుంది.

**కరోనా తర్వాత పెరిగిన వినియోగం**

ప్రజలు నెయ్యిని వినియోగించడం తిరిగి ప్రారంభించారు. కరోనా సమయంలో దీని ప్రాముఖ్యత పెరిగింది మరియు ప్రజలు ఆహార విషయాల్లో శ్రద్ధ వహించడం ప్రారంభించారు. సహజ నెయ్యి మన ఇంట్లోనే తయారు చేసుకోవచ్చు, బయట కూడా లభిస్తుంది. మన దేశంలో నెయ్యికి- మన సంస్కృతికి అవినాభావ సంబంధం ఉంది.

**25 నుండి 30 శాతం పెరిగిన డిమాండ్**

భారతదేశంలో నెయ్యి ఉత్పత్తి నిరంతరం పెరుగుతూనే ఉంది. ఇప్పటి వరకు అందిన నివేదిక ప్రకారం కరోనా మహమ్మారి ప్రారంభమైన తర్వాత నెయ్యికి డిమాండ్ 25 నుండి 30 శాతం పెరిగింది. నెయ్యి ఆరోగ్యానికి సంబంధించినది మాత్రమే కాదు దీనిని మనం చేసే దేవుడి పూజకి కూడా ఉపయోగిస్తుంటాం. దీని వినియోగం పరంగా చూస్తే నెయ్యి ప్రజల విశ్వాసంతో ముడిపడి ఉందనే చెప్పాలి. పురాణాల ప్రకారం వేద దేవుడు అయినట్టి ప్రజాపతి దక్షుడు తన రెండు చేతులను రుద్దడం ద్వారా మొదటిసారిగా నెయ్యిని తయారు చేశాడు. ఈ నెయ్యిని అగ్నిలో వేసి తన పిల్లలను సృష్టించాడు.

**మన విశ్వాసంతో ముడిపడింది**

ఇది కాకుండా నెయ్యికి భారతీయ సంస్కృతితో లోతైన సంబంధం ఉంది. మన దేశంలో హిందూ వివాహాల నుండి జరిగే అన్ని రకాల శుభకార్యాలకు నెయ్యిని హోమ గుండంలో సమర్పించబడుతుంది. ఇది కాకుండా, ఆయుర్వేదంలో నెయ్యి దివ్యౌషధంగా కూడా పరిగణించబడుతుంది. నెయ్యిలో ఉండే పోషక గుణాల కారణంగా చాలా మంది ఇంట్లో ఉపయోగిస్తారు.

## ఎక్కువగా కాలం జీవించే వారు ఉదయాన్నే ఏం చేస్తారో మీకు తెలుసా?



ప్రస్తుతం ఇప్పుడున్న రోజుల్లో మనిషి జీవిత కాలం తగ్గిపోతుంది. జీవన విధానం, ఆహారపు అలవాట్ల కారణంగా రోగాలు, అనారోగ్య సమస్యలు ఎక్కువ అయిపోతున్నాయి. ఉరుకుల పరుగుల బిజీ లైఫ్ కారణంగా ఆరోగ్యంపై అంతాగా ఫోకస్ పెట్టడం లేదు. ఈ క్రమంలో శరీరంలో రోగ నిరోధక శక్తి తక్కువ అయిపోతుంది. దీంతో రోగాలతో పోరాడలేకపోతున్నారు. ఫలితం దీర్ఘకాలి వ్యాధులు చుట్టుముడుతున్నాయి. ఆ తర్వాత ప్రాణాలతో పోరాడాల్సి వస్తుంది. ఎంత బిజీ లైఫ్ ఉన్నా.. కాస్త సమయం మనం తీసుకునే ఆహారం విషయంలో, వ్యాయామానికి కేటాయిస్తే.. బాడీ బలంగా ఉంటుంది. తాజాగా ప్రపంచంలో ఎక్కువ కాలం జీవించే వారు పాటించే నియమాలపై పలు అధ్యయనాలు చేశారు శాస్త్రవేత్తలు. ఈ అధ్యయనాల్లో ఆసక్తికర విషయాలు బయటకు వచ్చాయి. అవేంటో తెలుసుకుని మీరూ పాటిస్తే ఆరోగ్యంగా ఉండటమే కాకుండా జీవిత కాలం కూడా పెరుగుతుంది.

**వ్యాయామం:** ఉదయాన్నే కనీసం ఒక ఐదు లేదా పది నిమిషాలైన మీకు నచ్చిన, వచ్చిన వ్యాయమాలు చేయవచ్చు. లేదా ఆ పది నిమిషాలు వాకింగ్ చేయడానికైనా ప్రాధాన్యత ఇవ్వండి. ఉదయాన్నే వ్యాయామాలు చేయడం వల్ల శరీరంలోని కండరాలు బిగుతు పోకుండా సాగుతాయి. ఎక్సర్ సైజ్ చేయడం వల్ల ఎన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయో అందరికీ తెలుసు.

**పౌష్టికాహారమైన బ్రేక్ ఫాస్ట్:** ఉదయాన్నే న్యూట్రిషియన్స్ కలిగిన బ్రేక్ ఫాస్ట్ చేయడం ఉత్తమం. కొంత మంది ఉదయాన్నే టిఫిన్ ని స్కిప్ చేస్తూంటారు. మరికొంత మంది హడావిడిగా ఏదో తినేస్తారు. ఇలా కాకుండా.. మీరు తినే బ్రేక్ ఫాస్ట్ లో ప్రోటీన్, విటమిన్స్, మినరల్స్, పలు పోషకాలు ఉండేలా చూసుకోవాలి. ఇవన్నీ ఉండాలంటే మీ మార్నింగ్ బ్రేక్ ఫాస్ట్ లో ఓట్స్ అండ్ డ్రై ఫ్రూట్స్, సోయా మిల్క్ ని చేర్చుకోవడం ఉత్తమం.

**ఉదయాన్నే ఒక కాఫీ లేదా టీని తాగవచ్చు:** కొంత మందికి కాఫీ లేదా టీ తాగనిదే పని మొదలవ్వదు. అలాంటి వారు కాఫీ లేదా టీ తాగవచ్చు అందులో ఎలాంటి తప్పు లేదు. ఉదయాన్నే కాఫీ లేదా టీ తాగడం వల్ల మీ మూడ్ మారుతుంది. మీరు ఉత్సాహంగా ఉంటారు. అయితే మీ కాఫీ లేదా టీలలో చక్కెరకు బదులుగా స్టేవియా మొక్కల పౌడర్‌ను కలుపుకోవచ్చు. దీని వల్ల ఎలాంటి చెడు ప్రభావం ఉండదు.

**ప్రశాంతంగా మాట్లాడండి:** బిజీ లైఫ్ కారణంగా ఇంట్లో పనులు త్వరగా అవ్వవు. మరో వైపు ఆఫీసుకు టైం అవుతుంది. ఇలాంటి సమయంలో ఎవరికైనా చిరాకు అనేది కామన్ గా వస్తుంది. దీంతో మన చిరాకును ఇతర వ్యక్తుల మీద చూపిస్తాం. అలా కాకుండా వీలైనంత వరకూ ఇతర వ్యక్తులతో ప్రశాంతంగా మాట్లాడాలి.

# జామపండ్లని ఇలా తీసుకుంటే షుగర్ కంట్రోల్ అవుతుందట

షుగర్ ఒక్కసారి వచ్చిందంటే దానిని కంట్రోల్ చేయకపోతే బాడీలోని పార్ట్స్ ఎఫెక్ట్ అయి మరణానికి కారణమవుతుంది. ఇది వంశపారంపర్య వ్యాధి అని కూడా చెప్పొచ్చు. కాబట్టి, దీనిని కంట్రోల్ చేసుకోవడం చాలా ముఖ్యం.

**షుగర్** డయాబెటిస్ ఉంటే దానిని కంట్రోల్ చేసుకోవడం చాలా ముఖ్యం. దీనిని కంట్రోల్ చేసేందుకు కొన్ని ఇంటి చిట్కాలున్నాయి. ఇవన్నీ కూడా ఎంతో హెల్ప్ చేస్తాయి. శరీరానికి ఎలాంటి హాని కలిగించవు. అందులో జామకాయలు తినడం కూడా ఒకటి. దీనిని సరిగ్గా తింటే కచ్చితంగా షుగర్ కంట్రోల్ అవుతుందట.

**జామలోని పోషకాలు** జామలో చాలా పోషకాలున్నాయి. ఇందులో ఆరెంజెస్ కంటే ఎక్కువగా విటమిన్ సి ఉంటుంది. ఇందులో విటమిన్ బి2, ఇ, కె, ఫైబర్, మాంగనీస్, పొటాషియం, ఐరన్, ఫాస్పరస్ పుష్కలంగా ఉన్నాయి. జామపండు అనేక వ్యాధుల నుండి కాపాడుతుంది. జామ, జామ ఆకు, కాండంలో కూడా అనేక పోషకాలున్నాయి.

**ఎలా తీసుకోవాలి** జామ కాయలు దోరగా ఉన్నవి తీసుకోండి. వాటిని మెత్తగా మిక్సీ పట్టండి. అందులో 250






మి.లీ నీరు, ఓ గ్లాస్ జ్యూస్‌కి నీరు కలిపి ఉంచండి. దీనిని మరుసటి రోజు పరగడపున తీసుకుండి. ఇలా జామపండ్లని తీసుకుంటే షుగర్ కంట్రోల్ అవుతుంది.

**కారణం** జామలో డైటరీ ఫైబర్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర శోషణని నెమ్మదిస్తుంది. ఇది చెక్కర పెరగకుండా చేస్తుంది. అదే విధంగా, జామపండులో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. అంటే షుగర్ లెవల్స్‌ని కంట్రోల్ చేస్తుంది. షుగర్ లెవల్స్‌ని తక్కువ స్థాయిలో మాత్రమే పెంచుతుంది. మధుమేహాన్ని కంట్రోల్ చేయడానికి చాలా మంచిది.

# నల్లటి వాలు కురులు కావాలా?



నల్లటి వాలు కురులు కావాలని ప్రతి అమ్మాయి కోరుకుంటుంది. కానీ దుమ్ము, ధూళి, కాలుష్యం, ఆహార అలవాట్లు, జీవనశైలి కారణంగా అది జుట్టు రాలిపోతుంటుంది. ఫలితంగా జుట్టు పలచబడి పీలగా తయారవుతుంది. వీటికి తోడు మనం స్టైలింగ్ కోసం ఉపయోగించే రకరాల ఉత్పత్తులు వెంట్రుకలను నిర్జీవంగా మార్చేస్తుంటాయి. జుట్టు ఆరోగ్యంగా ఎదగడానికి అవసరమైన పోషకాలను ఎప్పటికప్పుడు ఆహారం ద్వారానే అందించాలి.

తలస్నానం చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. ముఖ్యంగా సల్ఫేట్ ఎక్కువగా లేని షాంపూను మాత్రమే ఉపయోగించాలి. రసాయనాలు తక్కువగా ఉండే ఉత్పత్తుల్ని ఎంత తక్కువ వాడితే జుట్టు అంత ఆరోగ్యంగా ఉంటుంది.

అలాగే అప్పుడప్పుడూ బృంగరాజ్ నూనెను కురులకు అందిస్తూ ఉండాలి. దీనిని నేరుగా వెంట్రుకలకు పెట్టకూడదు. కొబ్బరి నూనె లేదా ఇతర ఏదైనా హెయిర్ ఆయిల్‌లో దీనిని మిక్స్ చేసి మీ జుట్టుకు అప్లై చేయాలి. ఇందులో విటమిన్లు ఇ, డి, బి అధికంగా ఉంటాయి. ఇందులో జుట్టుకి మేలు చేసే ఐరన్, మెగ్నీషియం కూడా ఉంటుంది.

బృంగరాజ్ నూనెలో బయోటిన్, నియాసిన్, ఐరన్ ఉంటాయి. ఇది జుట్టు రాలడాన్ని నివారిస్తుంది. వాతావరణం కారణంగా తలెత్తే చుండ్రు సమస్యను నివారించడానికి కూడా ఈ నూనెను ఉపయోగించవచ్చు.

బృంగరాజ్ నూనెను కొబ్బరి నూనెతో కలిపి తలకు పట్టించాలి. అనంతరం కొద్ది సేపు మసాజ్ చేయాలి. ఇలా చేయడం వల్ల తలలో తేమను కాపాడుతుంది. జుట్టు రాలడం తగ్గిపోవడమేకాకుండా, చుండ్రు సమస్య కూడా తొలగిపోతుంది

## తోటకూరపాడులో పిడుగుపాటుకు 4 దుక్కిటెద్దులు, 17మేకలు మృతి



హుకుంపేట మండలంలోని దుర్గం పంచాయితీ, తోటకూరపాడు గ్రామంలో పడిన అకాల వర్షంలో పిడుగుపాటుకు ఆ గ్రామానికి చెందిన పాంగి కళ్యాణ్‌కు సంబంధించిన దుక్కి ఎద్దులు (రెండు), మేకలు 8, పాంగి అప్పారావుకు చెందిన- దుక్కి ఎద్దులు (రెండు) మేకలు- రెండు, పాంగి చిన్నా రావుకు చెందిన- మేకలు 5, పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందాయి. వ్యవసాయ పనులు ప్రారంభ సమయంలో దుక్కిటెద్దులు చనిపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. తక్షణమే ప్రభుత్వం మృతి చెందిన దుక్కి టెద్దులు, మేకలకు నష్ట పరిహారం చెల్లించాలని హుకుంపేట వైస్ ఎంపీపీ సూడిపల్లి కొండలరావును రైతులు డిమాండ్ చేశారు.


**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ఇ-టెండరు ప్రకటన నెం. CPMGSUWAT ENGG2024004, తేదీ. 24.05.2024

పని పేరు: విశాఖపట్నం ఎలక్ట్రిక్ లోకో షెడ్ బ్యాలన్స్ పనులు-ఎలక్ట్రిక్ లోకో షెడ్/విశాఖపట్నం వద్ద 225 లోకోలు హోమింగ్ కొరకు ఎలక్ట్రిక్ లోకో షెడ్ పెంపుదల (1) లోకో తనిఖీ కొరకు (17x95M) కవర్ షెడ్ ఏర్పాటు (2) ఐరనైట్ ఫ్లోరింగ్ ఏర్పాటు (3) తనిఖీచేయు పిట్స్ నిర్మాణం (4) పి.వే పనులు మరియు సంబంధిత అనుబంధ పనులు వగైరా.

సుమారు పని విలువ: ₹ 8,48,21,873.21. బయానా: ₹ 5,74,100/-, పని పూర్తి చేయు కాలం: 08 (ఎనిమిది) నెలలు.

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 21.06.2024న 1500 గంటలు.

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి. పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది. టెండరుదారులు/బిడ్డర్లు క్లాస్-III డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ కలిగి ఉండాలి మరియు IREPS పోర్టల్ నందు తప్పక నమోదు చేసుకుని ఉండాలి. రిజిస్టర్డ్ టెండరుదారు/బిడ్డరు మాత్రమే ఇ-టెండరింగ్ నందు పాల్గోనవలెను.

టెండరుదారుల యొక్క అన్ని సూచనలు టెండరుదారులు జాగ్రత్తగా చదవాలి మరియు అన్ని సూచనలు సమ్మతించినట్లు ధృవీకరించాలి.

డిప్యూటి ఛీఫ్ ఇంజనీరు (GSU) వాల్తేరు

PR-170/P/24-25


# సహజ మామిడి పళ్ళ సంతకు తరలి వచ్చిన నగరవాసులు

### పిఎల్ఎన్ రాజు రాష్ట్ర కమిటీ ప్రతి నిధి, ప్రకృతి వ్యవసాయదారుల సేవా సంఘం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సహజ సిద్ధంగా పండించి ముగ్గించిన వివిధ రకాల జాతుల మామిడి పళ్ళను కొనుగోలు చేసేందుకు నగర వాసులు అధిక సంఖ్యలో తరలి వచ్చారని ప్రకృతి వ్యవసాయదారుల సేవా సంఘం రాష్ట్ర కమిటీ ప్రతినిధి పిఎల్ఎన్ రాజు అన్నారు. ఈమేరకు శనివారం ఉదయం ప్రకృతి వ్యవసాయదారుల సేవా సంఘం విశాఖపట్నం ఎంవిపి కోలనీ డబల్ రోడ్డులో గల గిరిజన భవనం నందు మామిడి పళ్ళు ప్రదర్శన మరియు అమ్మకం కార్యక్రమం ప్రారంభించిన తర్వాత ఆయన మాట్లాడారు. ప్రతీ నెల చేస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా ప్రకృతి వ్యవసాయం చేస్తున్న మామిడి రైతులను ఆదుకోవాలనే సంకల్పంతో మామిడి రైతులతో రెండు రోజులు పాటు మామిడి పళ్ళు ప్రదర్శన మరియు అమ్మకం ఏర్పాటు చేస్తామన్నారు.

ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉండాలనే తలంపుతో మామిడి పళ్ళ సంతను ప్రతీ సంవత్సరం విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించామన్నారు. మామిడిని సాగు చేస్తున్న రైతులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో తులసి నేచురల్స్ సత్యన్నారాయణ, పాలెం నేచురల్స్ చవ్వాకుల అశోక్, వ్యవసాయ శాస్త్రవేత్త అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## 8న విశాఖలో మెగా జాబ్ మేళా

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖలో మరో జాబ్ మేళా యువతకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వనుంది. విశాఖపట్నం కేంద్రంగా జరిగే ఈ జాబ్ మేళాలో వేల ఉద్యోగాలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. ఈ ఉద్యోగాలన్నీ కూడా పేరున్న పలు కంపెనీలు, సాఫ్ట్ వేర్ కంపెనీలకు సంబంధించి ఉంటాయని విశాఖ ముస్లిమ్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎకనామిక్ డెవలప్ మెంట్ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ అల్ హజ్ రహమతుల్లాహ్ బేగ్ ఒక ప్రకటనలో తెలిపారు.

అసోసియేషన్ ఆఫ్ ముస్లిం ప్రొఫెషనల్స్, విశాఖ ముస్లిమ్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎకనామిక్ డెవలప్‌మెంట్ వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 8వ తేదీన అక్కయ్య పాలెం అబిద్ నగర్ హైవే రోడ్డులో గల అబుల్ కలాం అజాద్ షాది ఖానాలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని రహమతుల్లాహ్ బేగ్ తెలిపారు. జూన్ 8 శనివారం ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకూ జాబ్ మేళా ఉంటుందని పేర్కొన్నారు.

పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేట్, విద్యార్హత కలిగిన 18 సంవత్సరాల వయసు పైబడిన వారు జాబ్ మేళాకు అర్హులని తెలిపారు. జాబ్ మేళాకు హాజరుకానున్న అభ్యర్థులు వారి యొక్క 5 రెస్యూమ్, 5 పాస్ పోర్ట్ సైజ్ ఫొటోస్ తీసుకొని రావాలని వెల్లడించారు.

జాబ్ మేళాలో పాల్గొనదలిచిన వారు తమ దరఖాస్తులను ముందుగా www.tinyurl.com/AMPjobDrive2024 వెబ్ సైట్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.

రిజిస్ట్రేషన్ పూర్తిగా ఉచితం అని తెలిపారు. నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు రహమతుల్లాహ్ బేగ్, సెల్ నెంబర్ 9848195722 ను సంప్రదించవచ్చునని తెలిపారు.

# భూ దోపిడీలపై సమగ్ర విచారణ జరపాలి




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్ రెడ్డి అతని కుమారుడు, అతని అనుచరుడు త్రిలోక్ కలిసి భోగాపురం పరిసర ప్రాంతాల్లో 800 వందల ఎకరాల భూ దందాపై సమగ్ర విచారణకు సిట్ వేసి తక్షణమే విచారణ జరిపించాలని, జవహర్ రెడ్డిని విధుల నుంచి తప్పించాలని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వక కార్యదర్శి మాజీ శాసన మండల సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఈరోజు ఉదయం పార్లమెంట్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో కేంద్ర ఎన్నికల కమిషన్‌ను డిమాండ్ చేశారు. గత ఏడాది ప్రభుత్వం ఇచ్చిన అసైన్డ్ జీవో 596న అడ్డం పెట్టుకొని డి పట్టా భూములకు ఫ్రీ ఓల్డ్ అనుమతులు తీసుకొని తరువాత తమ బినామీల పేరట రిజిస్ట్రేషన్ చేయిస్తున్న విషయాన్ని బయటపడిన ఇటు జిల్లా కలెక్టర్ మల్లికార్జున్ గాని ఉత్తరాంధ్ర మంత్రులు నోరు మెదకకపోవడం విడ్డూరంగా ఉందని నాగ జగదీష్ అన్నారు. విశాఖను రాజధానిగా చేస్తామని ప్రభుత్వ ప్రకటనతో అక్రమాలకు భూదందాలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని, బిల్డ్ ఏపీ పేరుతో 6,116 ఎకరాల భూమిని దళితులు భూములు సన్న కారు చిన్న కారు రైతులు జిరాయితి భూములు కారు చౌక కొనుగోలు చేసి వైసిపి మంత్రులు ఎమ్మెల్యేలు నాయకులు కోట్లాది రూపాయల సంపాదించడానికి బలితెగించారని, అప్పటి పాచిక పారడంతో పేదల భూములను లాక్కునేందుకు చట్టం 2023 తీసుకొని వచ్చారని, బడుగు బలహీన హరిజన గిరిజన భూములను లాక్కునేందుకు ద్వారాలు తెరిచారని నాగ జగదీష్ వైసీపీ ప్రభుత్వం మండిపడ్డారు. అండతో వేల కోట్లు రూపాయలు విలువైన భూములను అన్యాక్రాంతమవుతున్నాయని, విశాఖ అభివృద్ధి అంటే ప్రభుత్వ భూములను కబ్జా చేయడమేనా నాగ జగదీష్ జగన్ రెడ్డిని ప్రశ్నించారు. విశాఖపట్నంలో ఋషికొండ, దర్భండ, కుసులవాడ ప్రాంతాల్లో ఉన్న వందల ఎకరాల భూములు కబ్జాకు గురయ్యాయని, రోజు పత్రికల్లో మీడియాలో అనేక కథనాలు వస్తున్నాయని ప్రభుత్వం పేదల భూములను కాపాడవలసిన ప్రభుత్వ పెద్దలే భూకబ్జా దారులుగా మారారని, ముఖ్యంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పైనే భూకంభకోణాల ఆరోపణ వస్తే వాటిపై విచారణ జరపవల సిన విశాఖ జిల్లా కలెక్టర్ నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని, అలాంటివి జరగలేదని, గత ఐదు సంవత్సరాలు నుండి జిల్లా కలెక్టర్ గా ఎటువంటి బదిలీలు లేకుం డా అధికార పక్షానికి దోపిడీకి సహకరిస్తూ ఉన్నందునే స్థానభ్వంసం కాకుండా ఉండగలుగు తున్నాడని నాగ జగదీష్ ఘాటుగా విమర్శలు చేశారు. పట్టణ శాఖ అధ్యక్షులు డాక్టర్ కేకేవిఏ నారాయణరావు మాట్లాడుతూ కడప నుంచి ఎవరో వచ్చి శ్రీకాకుళం జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల్లో భూదందాలకు పాల్పడుతున్నారని వైసీపీ నేత మంత్రి ధర్మాన ప్రసాదరావు గతంలో చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం జరుగుతున్న భూ కుంభకోణాలకు అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని నారాయణరావు అన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లా గా ఉన్నప్పుడు 1970లో అన్నవరం రెవెన్యూ పరిధిలో మా తాత ముత్తాతలు ప్రభుత్వం ఇచ్చిన భూముల్లో జీడి, మామిడి, నీలగిరి తోటలు వేసుకుని జీవిస్తున్నామని, తాతల నుండి వారసత్వంగా వస్తున్న భూములను తాము ఎవరికీ అమ్మలేదని, రైతాంగం స్పష్టం చేయడం చూస్తుంటే అధికారుల దోపిడీ ఏ స్థాయిలో ఉందో దీన్ని బట్టి అర్థమవుతుం దని, రెవెన్యూ అధికారులు కాపాడవలసింది పోయి, కంచె చేను మేసినట్లు జవహర రెడ్డి అతను బినామీలు తీరు కనపడుతుందని, కావున దీనిపై సమగ్ర విచారణకు తక్షణమే ఎన్నికల కమిషన్ స్పందించి సాగులో ఉన్న బడుగులకు న్యాయం చేయాలని నాగ జగదీష్ నారా యణరావు డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణ ఉపాధ్యక్షులు బోడి వెంకటరావు పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి విల్లూరి రమణ బాబు తదితరులు పాల్గొన్నారు.

## 4వ తేదీన మద్యం దుకాణాల మూసివేత

**విజయనగరం:** ఓట్ల లెక్కింపు జరిగే జూన్ 4వ తేదీన జిల్లాలో మద్యం షాపులన్నిటినీ మూసివేస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. ఆ రోజు జిల్లాలోని అన్ని ప్రభుత్వ మద్యం దుకాణాలు, బార్ అండ్ రెస్టారెంట్లు, సంకిలి లోని డినేచర్డ్ ఇథనాల్ యూనిట్, డినేచర్డ్ స్పిరిట్ మొలాసిస్ యూనిట్స్, మెథనాల్ యూనిట్లు, కల్లు దుకాణాలను మూసివేయాలని కలెక్టర్ ఆదేశించారు. 3వ తేదీ సాయంత్రం 6 గంటలు నుంచి 4వ తేదీ మంగళవారం రోజంతా వీటన్నిటినీ మూసివేస్తున్నట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఈ డ్రైడే నిబంధనలను పాటించాలని ప్రకటనలో కోరారు. డ్రైడే రోజు మద్యం సేవించడం, కలిగి ఉండం, త్రాగడం నేరమని, దానిని అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# డైట్‌లో డిప్లొమా జాబ్ ఎచివర్స్ డే వేడుక



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక డైట్ అటానమస్ కళాశాలలో డిప్లొమా విద్యార్థులకు జాబ్ ఎచివర్స్ డే వేడుక జరిగింది. ఈ వేడుకలో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను వారి తల్లితండ్రులను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ డైట్ తో చాలా కోర్ కంపెనీలు సాఫ్ట్వేర్ కంపెనీలు ఎం. వో.యు చేసుకున్నాయని తద్వారా విద్యార్థులకు మరిన్ని ఎక్కువ నియామకాలు జరగనున్నాయని తెలియిజెసారు. ఈ సందర్భంగా అతిథి డాక్టర్ ఆర్. వైకుంఠరావు మాట్లాడుతూ మరిన్ని 'మల్టీనేషనల్ కంపనీలలో విద్యార్థులు చురుకుగా పాల్గొనాలని తెలియజెసారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ కె దుర్గా శ్యామ్ ప్రసాద్ మాట్లాడుతూ డైట్‌లో ప్రాంగణ నియామకాలకు పెద్ద పీట వేసారని దీనిని అందరం ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమానికి డీన్ ఎకడమిక్స్ డాక్టర్ కే పార్వతి, డీన్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్. కే ఈశ్వర రావు ఎకడమిక్ కోఆర్డినేటర్ కృష్ణ నాగ్, ట్రైనింగ్ అండ్ ప్లేసెమెంట్ ఆఫీసర్ హేమంత్ కుమార్ డిప్లొమా కోఆర్డినేటర్ ఎన్ సరితారాణి, వివిధ విభాగాధిపతులు మరియు అధ్యాపకులు పాల్గొన్నారు.

## మాధవధారలో ఘనంగా అభయాంజనేయ స్వామి జయంత్యోత్సవాలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శనివారం విశాఖపట్నం మాధవధార శ్రీ శ్రీ శ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయంలో హనుమాన్ జయంతి వేడుకలు వీఎంఆర్‌డీఏ చైర్మన్ సనపల చంద్రమౌళి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో పేడాడ రమణి కుమారి పాల్గొని స్వామి వారిని దర్శించుకుని అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కె.కె రాజు, 50వ వార్డు కార్పొరేటర్ వావిలపల్లి ప్రసాద్, 51వ వార్డు కార్పొరేటర్ రొయ్య వెంకటరమణ, ఖారవేల ఎడ్యుకేషనల్, కల్చరల్ అండ్ సోషల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పేడాడ నరసింగరావు, విశాఖ జిల్లా యువజన విభాగ అధ్యక్షుడు అల్ల శివ గణేష్, కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ పైడి శ్రీనివాసరావు, లక్ష్మి, సునీత, సనపల కొండల రావు, తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయం 8 గంటలకే కౌంటింగ్ ప్రారంభం



**విజయనగరం:** నిర్ణీత సమయం 8 గంటలకే ఓట్ల లెక్కింపు ప్రక్రియను ప్రారంభించాలని రిటర్నింగ్ అధికారులను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ నాగలక్ష్మి ఆదేశించారు. కౌంటింగ్, ఓట్ల లెక్కింపు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తాజాగా ఎన్నికల కమిషన్ నుంచి వచ్చిన ఆదేశాలపై కలెక్టొరేట్ సమావేశ మందిరంలో శనివారం సమావేశాన్ని నిర్వహించారు. 4వ తేదీ ఉదయం 8 గంటలకే పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఖచ్చితంగా ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. దీనికోసం 7.30 గంటలకే ట్రంకు బాక్సులు లెక్కింపు కేంద్రాల్లోకి తరలించి, 500 చొప్పున కట్టలు కట్టి టేబుళ్ల వద్దకు చేర్చాలని సూచించారు. ప్రాథమిక లెక్కింపులో మొదటి రౌండ్ గంట సమయం తీసుకున్నప్పటికీ, రెండో రౌండ్ నుంచి మాత్రం 45 నిమిషాల్లో పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. రెండో దశలో చేపట్టే పోస్టల్ ఓట్ల సమగ్ర లెక్కింపు ప్రక్రియలో ఒక్కో రౌండ్ లెక్కింపు పూర్తి కావడానికి గంటన్నర కంటే ఎక్కువ సమయం తీసుకోకూడదని సూచించారు. ఈటిపిబి లెక్కింపు కూడా వెంటనే ప్రారంభించాలని సూచించారు. ఖచ్చితంగా ఉదయం 7.30 గంటలకు స్ట్రాంగురూములను తెరవాలని, ఈ ప్రక్రియను వీడియో రికార్డింగ్ చేయించాలని చెప్పారు. ఉదయం 8.30 గంటలకు ప్రారంభమయ్యే ఈవిఎం ఓట్ల లెక్కింపులో ఒక్కో రౌండ్ 20 నిమిషాలలోపే పూర్తి చేయాలని ఆదేశించారు. అందుకు అనుగుణంగా 8.15 గంటలకే కంట్రోల్ యూనిట్లను కౌంటింగ్ టేబుళ్లవద్దకు చేర్చాలని సూచించారు. ప్రతీ రౌండ్ పూర్తయిన వెంటనే ఫలితాలను తప్పులు లేకుండా ఎన్‌కోర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు.

నిర్ణీత సమయానికి ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని ప్రారంభించి, సజావుగా, వేగంగా ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ కోరారు. కౌంటింగ్ ఏజెంట్లు ఉదయం 6.45 గంటలకల్లా లెక్కింపు కేంద్రాలవద్ద సిద్ధంగా ఉండేలా చూడాలని సూచించారు. లాటరీ ద్వారా ఎంపిక చేసిన 5 వివి ప్యాట్‌లను, సిద్ధంగా ఉంచిన ప్రత్యేక క్యాబిన్‌లలోకి తరలించి, ఒక్కో దానిలోని స్లిప్పులను 30 నిమిషాల్లోపే లెక్కించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యాక ఫారమ్-20 రిజల్ట్ షీట్, ఫారమ్-21 సి, ఫారమ్-21 ఇ, ఫారమ్-22 తదితర పత్రాలను తప్పులు లేకుండా, ఖచ్చితమైన వివరాలతో పూర్తి చేయాలని ఆదేశించారు. చిన్నపొరపాటుకు కూడా పెద్ద మూల్యం చెల్లించాల్సి వస్తుందని, ఎక్కడా ఎటువంటి పొరపాటు దొర్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కౌంటింగ్ సెంటర్లలో ఏర్పాట్లన్నీ ఆదివారం సాయంత్రానికి పూర్తి చేయాలని, సిబ్బందికి 3వ తేదీన ప్రత్యక్ష శిక్షణ ఇప్పించాలని సూచించారు. కౌంటింగ్ ముగిసిన తరువాత నిబంధనల ప్రకారం ప్యాకింగ్, సీలింగ్ ప్రక్రియలను పూర్తి చేసి, మరునాడు ఉదయం వాటిని గోదాములకు తరలించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించి ఎన్నికల కమిషన్ నుంచి వచ్చిన తాజా ఆదేశాలను కలెక్టర్ వివరించారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, డిఆర్ఓ ఎస్‌డి అనిత, నోడల్ అధికారులు, వివిధ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు, ఏఆర్ఓలు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన వీసీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం డిగ్రీ ఫలితాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. సత్య డిగ్రీ కళాశాలకు చెందిన బిబిఏ విద్యార్థిని కొమ్మురు రమ్య యూనివర్సిటీ టాపర్‌గా నిలచింది. కళాశాల విద్యార్థినులు కె.రమ్య, టి.ఊర్మిళ విజయనగరం జిల్లాలో ప్రధములుగా నిలచారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం.జేమ్స్ స్టీఫెన్, సత్య గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇనిస్టిట్యూషన్స్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శశిభూషణ రావు, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి సాయి దేవ మణి, విభాగాధిపతి ఎస్.వరూధిని పాల్గొన్నారు.

# విశాఖ పోలీసుల ట్రాఫిక్ స్ట్రెచ్ మేనేజ్మెంట్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే మొదటి సారిగా అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ & అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ డా॥ ఏ.రవి శంకర్, ఐ.పీ.ఎస్., చొరవతో షీలా నగర్ జంక్షన్ నుండి ఓల్డ్ గాజువాక జంక్షన్ వరకూ ట్రాఫిక్ స్ట్రెచ్ మేనేజ్మెంట్‌ను ప్రారంభించిన విశాఖ నగర పోలీసులు.




విశాఖ నగరంలో మరణాల శాతంలో ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు ద్వారా సంభవిస్తున్నాయని, ప్రతీ సంవత్సరం సుమారు 350 మంది రోడ్డు ప్రమాదాల వల్ల తమ విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని, నగరంలో రోడ్డు ప్రమాదాలు 0%కు తెచ్చే దిశగా అడిషనల్ డి.జి.పి, కమీషనర్ ఆఫ్ పోలీస్ & అడిషనల్ జిల్లా మేజిస్ట్రేట్ డా॥ ఏ.రవి శంకర్, ఐ.పీ.ఎస్., ఎన్.జి.ఓల భాగస్వామ్యంతో ట్రాఫిక్ స్ట్రెచ్ మేనేజ్మెంట్ ఏర్పాటు చేయుటకు పూర్తిగా సన్నద్ధం కావడం జరిగినది, నగరంలోని అన్ని ప్రాంతాలను డ్రోన్ ద్వారా, వీడియోల ద్వారా ప్రత్యేక అధికారులను నియమించి సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించారు.

పాత గాజువాక కూడలిలో పోలీసు ఉన్నతాధికారులు, ఎన్.జి.ఓల సమక్షంలో షీలా నగర్ జంక్షన్ నుండి ఓల్డ్ గాజువాక జంక్షన్ వరకూ మొట్ట మొదటి ట్రాఫిక్ స్ట్రెచ్ మేనేజ్మెంట్‌ను ప్రారంభించిన నగర పోలీసు కమీషనర్ ఏ పి చాంబర్స్, CII యంగ్ ఇండియా, ఒలివ్ సతీష్ వారి భాగస్వామ్యంతో 15 మంది ట్రాఫిక్ వాలంటీర్‌లను ఎంచుకొని ట్రాఫిక్ విధులపై వారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి సుమారు 04 కిలోమీటర్లు కలిగిన ఈ మొదటి ట్రాఫిక్ స్ట్రెచ్ మేనేజ్మెంట్ నందు విధులు నిర్వహించేందుకు నియమించడం జరిగినది. ట్రాఫిక్ స్ట్రెచ్ మేనేజ్మెంట్ ప్రధాన ఉద్దేశ్యం నగర ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా "0 ఆక్సిడెంట్ జోన్"గా ఈ రహదారిని రూపొందించడం.

ఈ కార్యక్రమంలో జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, ఫక్కీరప్ప కాగినెల్లి, ఐ.పీ.ఎస్., డి.సి.పి-02 సత్తి బాబు, ఏ.పి చాంబర్స్ నుండి శ్రీనాథ్ చిట్టూరి, శోభన్ ప్రకాష్, పైడా కృష్ణ ప్రసాద్, ఏ.లీలా రాణి, CII యంగ్ ఇండియా ప్రతినిధులు, ఒలివ్ సతీష్, traffic acp -01, traffic acp -02, traffic సిఐలు, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మజ్జి ప్రసాద్ పదవీ వీడ్కోలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 39 సంవత్సరాలుగా విశిష్ట సేవలు అందించిన మజ్జి ప్రసాద్ పదవి వీడ్కోలు వేడుకలు తోటి ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. డాబాగార్డెన్స్‌లో శుక్రవారం సాయంత్రం పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో కోటి ఉద్యోగులు ఘన వీడ్కోలు పలికారు. ముందుగా మజ్జి ప్రసాద్ దంపతులిద్దరికీ గజమాల వేసి, శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ప్రజారోగ్య సాంకేతిక శాఖ సబ్ డివిజన్ నెంబర్-1 విశాఖ కార్యాలయం నుండి వర్కింగ్ స్పెక్టర్ గ్రేడ్ 4గా ఉద్యోగ ప్రస్తావన ప్రారంభించి ఉత్తరాంధ్ర జిల్లాలో వివిధ పదోన్నతుల పొందారు. వివిధ సేవలు అందించి చివరిగా అనకాపల్లి కొత్తగా ఏర్పడిన డివిజన్ కార్యాలయంలో పీహెచ్ సర్కిల్ డిపిహెచ్ ఈవోగా పదవీ విరమణ చెందారన్నారు. మజ్జి ప్రసాదు వెంకటలక్ష్మి కుమారి ఆదర్శ దంపతుల శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో విలసిల్లాలని ఉద్యోగులందరూ ఆకాంక్షించారు. కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ సూపరింటెండెంట్ ఇంజనీర్ గణపతి రావు, ఈఈలు కామేశ్వరరావు, సుగుణకర రావు, రామకృష్ణ రావు, మహేష్, నర్సింగ రావు, అసోసియేషన్ సభ్యులు గురప్ప, సత్యనారాయణ, సన్నీ, కార్యాలయం సిబ్బంది డీఈఈ, ఏఈ, గుమస్తాలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొని పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు.

# ఐఐఎఫ్ఎల్ సమస్తా బాండ్ల ద్వారా రూ.వెయ్యి కోట్లు సేకరణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఐఐఎఫ్ఎల్ సమస్త ఫైనాన్స్, అనేది భారత దేశంలో అతి పెద్ద నాన్ బ్యాంకింగ్ మైక్రో ఫైనాన్స్ సంస్థ (ఎన్బిఎఫ్సి-ఏంఎఫ్ఐ), ఇది సూరక్షితమిన బాండ్స్ సామాజిక జారీ ద్వారా వెయ్యి కోట్లు సేకరించనుందని ఐఐఎఫ్ఎల్ సమస్త ఫినాన్స్ ఎండీ, సీఈవో వెంకటేష్ తెలిపారు. మూలధన వృద్ధి, వ్యాపార ఎదుగుదల కోసం ఇది ఉపయోగ పడుతుందని పేర్కొన్నారు. బాండ్స్ 10.50 శాతం ఆఫర్ చేస్తున్నాయన్నారు. అధిక సంరక్షణ అందిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ జారీ సోమవారం, జూన్ 3, 2024 న మొదలవుతుందని, జూన్ 14, 2024 శుక్రవారం ముగుస్తుందని తెలిపారు.



ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్ రూ. 800 కోట్ల వరకు (మొత్తం రూ. 1,000 కోట్లకు) ఓవర్-సబ్‌స్క్రిప్షన్‌ను నిలుపుకోవడానికి గ్రీన్-షూ ఎంపికతో కలిపి రూ. 200 కోట్లకు బాండ్లను జారీ చేస్తుందన్నారు. 60 నెలల కాల వ్యవధికి సంవత్సరానికి 10.50 శాతం అత్యధిక కూపన్ రేటును అందిస్తాయన్నారు. ఎన్సీడీ 24 నెలలు, 36 నెలలు, 60 నెలల కాల వ్యవధిలో అందుబాటులో ఉంటుందన్నారు. వడ్డీ చెల్లింపు ఫ్రీక్వెన్సీ ప్రతి సిరీస్‌కు నెలవారీ, వార్షిక ప్రాతిపదికన అందుబాటులో ఉంటుందని తెలిపారు.

క్రెడిట్ రేటింగ్ అంటే క్రిసిల్ రేటింగ్స్ లిమిటెడ్ ద్వారా "సి ఆర్ ఐ ఎస్ ఐ ఎల్- ఎ ఎ-/ వాచ్ డెవెలపింగ్", యూకయుట రేటింగ్స్, రీసర్చ్ లిమిటెడ్ ద్వారా "ఎక్యూట్ ఎ ఎఎ రేటింగ్ వాచ్ నెగటివ్ ఇంప్లికేషన్".

ఐఐఎఫ్ ఎల్ సమస్త ఫైనాన్స్ భారత దేశం అతటా 1,500 బ్రాంచీలలో భౌతిక స్థిరత్వం ఉంది. ఇది బాగా వైవిధ్యభరితమైన పోర్ట్‌ఫోలియో ద్వారా అండర్‌సర్వ్ మరియు అన్‌సర్వ్ జనాభా యొక్క క్రెడిట్ అవసరాలను అందిస్తుంది, ప్రధానంగా వెనుకబడిన నేపథ్యం నుండి వచ్చిన మహిళా వ్యవస్థాపకులు.సేకరించిన ఫండ్స్ క్రెడిట్ డిమాండ్ ని అలాంటి వినియోగ దారుల నుంచి వ్యాపార ఎదుగుదల ని పెంచడానికి వాడుతున్నారు." అని ఐఐఎఫ్ఎల్ సమస్త ఫినాన్స్ యొక్క ఎం డి మరియు సీ ఈ వొ మిస్టర్ వెంకటేష్ అన్నారు.

ఐఐఎఫ్ఎల్ సమస్త ఫినాన్స్ ఆధునిక మరియు ఖర్చు పెట్టదగ్గ ఫినాన్సియల్ ఉత్పత్తులను సభ్యులుగా ఉన్న మహిళలకు ఇస్తున్నారు మరియు భారతదేశంలోని గ్రామీణ, సెమీ అర్బన్ మరియు పట్టణ ప్రాంతాలలో సాగుదారులు, వ్యవసాయ కార్మికులు, కూరగాయలు మరియు పూల వ్యాపారులు, వస్త్ర వ్యాపారులు, టైలర్లు, హస్తకళాకారులు, అలాగే గృహ మరియు పారిశ్రామిక కార్మికులతో సహా సమాజంలోని బ్యాంకులు లేని వర్గాల నుండి జాయింట్ లయబిలిటీ గ్రూప్‌గా నిర్వహించబడింది.

ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్ కూడా 2023-2024 ఆర్థిక సంవత్సరానికి రికార్డు స్థాయిలో రూ. 503.05 కోట్ల నికర లాభాన్ని నివేదించింది, నిర్వహణలో ఉన్న రుణ ఆస్తులు సంవత్సరానికి 34.67% పెరిగి రికార్డు స్థాయిలో రూ.14,211.28 కోట్లకు చేరుకున్నాయి. ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్ కస్టమర్ల సంఖ్య మార్చి 31, 2023 నాటికి 23.54 లక్షల మంది కస్టమర్‌ల నుండి మార్చి 31, 2024 నాటికి 30,01 లక్షల మంది కస్టమర్‌లకు పెరిగింది, భారతదేశంలోని చిన్న గ్రామీణ మరియు సెమీ-అర్బన్ లొకేషన్‌లలో ఎక్కువగా మహిళలు ఉన్నారు. ఐఐఎఫ్ఎల్ సమస్తా ఫైనాన్స్, ఇది రిటైల్-కేంద్రీకృత నాన్-బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీ, ఐఐఎఫ్ఎల్అ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అనుబంధ సంస్థ, భారతదేశంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మరియు అత్యంత స్థితిస్థాపకమైన మైక్రోఫైనాన్స్ సంస్థలలో ఒకటి.

# డిఎస్ఓ సేవలు ఆదర్శవంతం

**పాడేరు, (విశాఖ సమాచారమ్):** జిల్లా పౌర సరఫరాల అధికారి శ్యాముమార్ సేవలు ఆదర్శవంతమని జిల్లా కలెక్టర్ ఎం. విజయ సేనీత అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన డిఎస్ఓ శ్యామ్ కుమార్ పదవీ విరమణ ఆత్మీయ సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఆఫ్లైన్ సమస్యలను అధిగమించి సకాలంలో లబ్దిదారులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసారని ప్రశంసించారు. మిగిలిన జిల్లాలతో సమానంగా పౌర సరఫరాల సేవలలో అగ్రగామిగా నిలిపారని అన్నారు. జిల్లాలలో తక్కువ కాలం పనిచేసినా అధికారులకు, సిబ్బందికి ఆదర్శంగా నిలిచారని చెప్పారు. టైపిస్టుగా ఉద్యోగంలో చేరి జిల్లా పౌర సరఫరాల అధికారిగా ఎదిగి పలువురికి ఆదర్శంగా నిలిచిన సౌమ్యుడని పేర్కొన్నారు. జిల్లాలో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించారని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగంలో షిఫ్టు డ్యూటీలు, ఎనిమిది గంటల డ్యూటీలు ఉండవని అన్నారు.




శ్యామ్ కుమార్ సేవలను యువత ఆదర్శంగా తీసుకుని జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

సన్మాన గ్రహీత పి. వి. శ్యామ్ కుమార్ మాట్లాడుతూ గత ఏడాది జూలై 5 వతేదీన జిల్లా పౌర సరఫరాల అధికారిగా బాధ్యతలు స్వీకరించానని అందరి సహకారంతో విజయవంతంగా విధులు నిర్వహించానని చెప్పారు.

ముఖ్యంగా డి.ఎం. గణేష్ సహకారంతో తక్కువ సిబ్బందితో అన్ని సమస్యలను అధిగ మించి నిత్యావసర సరకులు పంపిణీ చేయగలిగానని అన్నారు. విధుల్లో సంపూర్ణ సహకారం అందించిన అధికారులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలియ జేసారు. అనంతరం జిల్లా కలెక్టర్, డి. ఆర్ . ఓ శాలువా కప్పి సన్మానించారు. పలువురు అధికారులు, సిబ్బంది శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలియ జేసారు.

ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ బి. పద్మావతి, ఎస్ డిసి పి. అంబేద్కర్, సివిల్ సప్లైస్ డి. ఎం. బి. గణేష్ కుమార్, పౌర సరఫరాల డిప్యూటీ తాహశిల్దార్ ప్రశాంత్, డి.పి. ఆర్. ఓ .పి. గోవిందరాజులు, ఎల్. డి. ఎం. రవితేజ, తాహశిల్దార్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# కొల్హాపూర్ శ్రీమహాలక్ష్మి, కామాఖ్య అమ్మవారి సేవలో సీ.ఎం రమేష్ దంపతులు





**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మహారాష్ట్రలో ఉన్న ప్రముఖ పుణ్య క్షేత్రం అష్టాదశ శక్తి పీఠాలలో ఏడవ శక్తి పీఠం అయిన కొల్హాపూర్ శ్రీమహాలక్ష్మి దేవివారి దేవాలయం మరియు అస్సాం రాష్ట్రము గౌహతి లో ఉన్న 13 వ శక్తి పీఠం అయిన కామాఖ్య అమ్మవారి దేవాలయాలను అనకాపల్లి కూటమి ఉమ్మడి భాజపా అభ్యర్థి సీ.ఎం రమేష్ కుటుంబసమేతంగా అమ్మవార్ల దర్శనం చేసుకుని పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవార్ల ప్రత్యేక పూజల్లో సీ.ఎం రమేష్ దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీ మహాలక్ష్మి దేవాలయం గురించి సీ.ఎం రమేష్ మాట్లాడుతూ సతీదేవికి చెందిన నయనాలు ఈ క్షేత్రంలో పడ్డాయన్నది పురాణగాథ మనకు తెలియజేస్తుంది అని మన భారతదేశంలో ఉన్న లక్ష్మీదేవి ఆలయాలలో ఎప్పటికీ అగ్రభాగాన నిలిచే ఆలయం అని మరియు కామాఖ్య దేవి శక్తి పీఠం అమ్మవారి మానవసృష్టికి మూలకారణమైన స్థానం కాబట్టి ఈ ప్రదేశం అన్ని శక్తిపీఠాల్లోకెల్లా అత్యంత ప్రాముఖ్యత గల ముఖ్యమైన రెండు శక్తీ పిఠాలును నా కుటుంబసభ్యులు తో దర్శనం చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నాను అని తెలిపారు.

దర్శనం ఏర్పాట్లుకు సహకరించిన ఆలయ సిబ్బందికి మరియు స్వాగతం పలికిన స్థానిక భాజపా నాయకులు కు ప్రత్యేకంగా ధన్యవాదములు తెలియజేస్తూ తెలుగు రాష్ట్ర ప్రజలందరిపై అమ్మలు గన్న అమ్మ అధిపరాశక్తీ అమ్మవారి అనుగ్రహం ఆశీస్సులు ఉండాలని, అనకాపల్లి జిల్లా ప్రజలకు సేవ చేసే శక్తిని అదృష్టన్నీ ప్రసాదించాలని, అనకాపల్లి జిల్లాను ఆర్థికంగా ఉన్నతమైన ప్రాంతంగా దేశంలో ప్రత్యేక గుర్తింపు రావాలి అని మహాలక్ష్మి అమ్మవారును,కామాఖ్య అమ్మవార్లను మనస్ఫూర్తిగా కుటుంబసమేతంగా కోరుకున్నాము అని పూజలు అనంతరం అనకాపల్లికి బయలుదేరనున్నారు అని రేపటి నుండి నాయకులతో జరుగు సమీక్షలలో పాల్గొంటారు అని తెలియజేశారు.

# నిబద్ధత, సమయస్ఫూర్తి విజయానికి సోపానాలు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ అధికారి విజయవంతంగా విధినిర్వహణ సాగించాలంటే వృత్తి పట్ల నిబద్ధత సమయస్ఫూర్తి కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి చెప్పారు శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ ఏ. హేమంత్ డి పి ఆర్ ఓ డి.సాయి బాబాల పదవీ విరమణ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా॥ హేమంత్ శాఖాపరమైన కార్యక్రమాలు కాకుండా అనేక విషయాలలో తనకు సలహాలు సూచనలు ఇచ్చే వారని, ఆయన అనుభవాలను తెలుసుకొని ఎన్నో విషయాలు నేర్చుకున్నానని చెప్పారు. డిపిఆర్ఓ సాయిబాబా విలేకరులతో సత్సంబంధాలు నెరపుతూ యంత్రాంగానికి ఎంతగానో తోడ్పడ్డారని చెప్పారు. వీరిలా జిల్లా కలెక్టర్ కు సలహాలు, సహాయ సహకారాలు అధికారుల నుండి ఉన్నట్లయితే జిల్లా కలెక్టర్ సునాయాసంగా విజయవంతం అవుతారని చెప్పారు. అనంతరం వారి ఇరువురిని జిల్లా కలెక్టర్ వివిధ శాఖల అధికారులు ఘనంగా సత్కరించారు. అంతకుముందు సన్మాన గ్రహీతలను జి రామారావు డ్వామా పిడి ఈ.సందీప్ జెడ్పి సీఈఓ పోల్ నాయుడు ఏపీఎంఐపి అధికారి జీవీ లక్ష్మి బీసీ డబ్ల్యూ ఓ రాజేశ్వరి ఏ టి డబ్ల్యూ ఓ నాగ శిరీష మాట్లాడారు. అనంతరం సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ తమ అనుభవాలను తెలియ చేశారు కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి బి దయానిధి వివిధ శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కౌంటింగ్ ఏజెంట్లకు శిక్షణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** పెందుర్తి నియోజకవర్గం సంబంధించి కౌంటింగ్ ఏజెంట్లకు పెందుర్తి మహిళా ప్రగతి కేంద్రంలో ఒకరోజు శిక్షణ ఇవ్వడం జరిగింది పెందుర్తి రిటర్నింగ్ అధికారి పి. శేష శైలజ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కౌంటింగ్ సమయంలో ఏజెంట్లు ఏ విధంగా ప్రవర్తించాలని నియమ నిబంధనలను ఆర్ఓ శేష శైలజ వివరించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలు వివరించారు. జూన్ 4వ తేదీ ఉదయం 6 గంటలకు ఆంధ్ర యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాలని పేర్కొన్నారు. పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ పై పూర్తి వివరణ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఆర్వోలు, పెందుర్తి సిఐ రామకృష్ణ, ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, వారు నియమించిన కౌంటింగ్ ఏజెంట్లు, ఎన్నికల సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# హనుమాన్ జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న రత్నాకర్

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** హనుమాన్ జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ గవరపాలెంలో శ్రీ పెద రామస్వామి దేవస్థానం వద్ద ఆంజనేయ స్వామి వారి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. తోటాడ జంక్షన్ వద్ద గల శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గవరపాలెం కొణతాల సుబ్రమణ్యం గారి వీధిలో శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు, పార్క్ సెంటర్ వద్ద గల శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకున్నారు. శారద నగర్‌లో కొలువైన శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తూరులో గల శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. కసింకోట మండలం సలాది వీధిలో కొలువైన శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉగ్గినపాలెం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి వారి జయంతి ఉత్సవాలలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొణతాల సత్యనారాయణ, కొణతాల శ్రీను, బొడ్డేడ జోగి నాయుడు, కొణతాల గోపికృష్ణ, శిలపర శెట్టి బాబి, దొడ్డి రమణ, మొల్లి రమణబాబు, కోరిబిల్లి ఆరుద్ర, పొలిమేర నాయుడు, రేబాక ఇంద్ర కుమార్, నందవరపు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## Hospitals in Visakhapatnam (Vizag)

**Hospital & Address with Phone Numbers**

**King George Hospital:**
Maharanipeta, Visakhapatnam – 530002, Tel: 0891-2564893

**Govt. Victoria Hospital:**
Chengalarao peta, Visakhapatnam. Tel: 0891-2562637

**Apollo Hospitals:**
Waltair Main Road Ram Nagar, Visakhapatnam – 530002. Tel: 0891 272 7272

**Abhaya Hospital:**
KGH Down, Visakhapatnam -2. Tel: 0891-2703444, 2703555

**A N Beach Hospital:**
#15-9-13/24, Krishna Nagar Maharanipeta, Visakhapatnam – 530002. Tel: 0891 326 8080, 0891 326 3339, 9849447777

**Anupama Surgical & Children Hospital:**
Dwaraka Nagar 3rd Lane, Visakhapatnam – 530016. Tel: 0891-666 2122, 274 8811, 9848193004

**Aditya Multicare Hospital:**
#18-1-33, Opp: KGH Gate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-256 6664, 9542220555, 9949877717

**Apoorva Hospital:**
#50-17-62, Rajendra Nagar, Seethammapeta, Visakhapatnam.
Tel: 0891-2747436, 2701258

**Bharathi Hospital:**
#14-24-1, Maharanipeta, Visakhapatnam – 530002. Tel: 0891 252 6500, 7093772862

**CARE Hospitals:**
Ramnagar Main road, Visakhapatnam – 530002. Tel: 0891 304 1444

**Manipal Hospital Vishakhapatnam:**
#15-2-8 / A, Near Century Club Maharanipeta, Visakhapatnam – 530002.

**OMNI RK Super Specialty Hospital:**
Opp: Lions Club, Waltair Main Road, Ram Nagar, Visakhapatnam – 530002.
Tel: 0891 308 0300

**Padmasri Hospital:**
#49-48-16 / 5, NH- 5, Akkayyapalem, Visakhapatnam – 530016.
Tel: 0891 273 4747, 656 4747

**Seven Hills Hospital:**
Rockdale Layout, Waltair Main Road, Visakhapatnam – 530002.
Tel: 0891 667 7777, 9393110402

**Samudra Hospitals:**
Andhra Bank, KGH Down, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-253 3955, 9492533955, 9848133660

**Sraddha Hospital:**
#14-37-45, Near Collector Office Jn., Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-279 7878, 271 6868

**Suraksha Health Park :**
#38-40-42 / 2, 104, Main Road, Marripalem, Visakhapatnam – 530018.
Tel: 0891 664 6666, 669 7777, 9295062622, 9295062636

**Vizag Hospital & Cancer Research Centre:**
MVP Sector- 7, P. No: 1, Visakhapatnam – 530017.
Tel: 0891 255 1811, 255 3212

**Kala Hospitals :**
Beside BVK Degree College Lane, Dwaraka Nagar, Visakhapatnam – 530016. Tel: 0891 276 4748, 9849123546

**Kanaka Durga Nursing Home:**
#15-6-10A, Near Zillaparishaid, Visakhapatnam -2. Tel: 0891- 5567201, 2569865, 2566932

**Sagara Durga Hospital:**
#15-13-6, Krishna Nagar, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-252 6833

**Dr. Mangamma Hospital :**
#17-1-17, Opp: KGH Gate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891-272 0077, 0891-272 0088, 8019131694

**Indus Hospitals :**
KGH down, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891 250 8881, 9848724365, 9948724365

**Mahatma Gandhi Cancer Hospital and Research :**
MVP Colony , Visakhapatnam – 530017.
Tel: 0891 287 8787

**Queens NRI Hospital :**
#50-53-14, Near Gurudwar Rd, Seethammadhara, Visakhapatnam – 530013.
Tel: 0891-282 7777

**Lazarus Hospitals :**
Waltair Main Rd, Opp: Vasan Eye Care, Ram Nagar, Visakhapatnam – 530002
Tel: 0891-2780780, 0891-278 4784

**Icon Krishi Hospitals:**
Near Bharat Heavy Plate & Vessels Ltd. Sheela Nagar, Visakhapatnam – 530012.
Tel: 8885542944, 8885542955, 8885542977

**MGR Hospitals:**
#8-4-32, Doctor's Colony Pedawaltair, Visakhapatnam – 530017.
Tel: 0891 275 5908, 9573247590

**R K Hospital:**
#26-16-7, Gajuwaka, Visakhapatnam – 530026. Tel: 9348423777

**Vivekananda Hospital:**
# 49-9-24 Akkayyapalem, Visakhapatnam – 530016. Tel: 0891 274 8353,
0891-275 0654

**Nikitha Hospital:**
Seethammadhara Junction, Visakhapatnam – 530013. Tel: 0891-250 1501,
271 9797, 271 9696

**Vaishnavi Hospital:**
2nd Lane, Collectorate, Maharanipeta, Visakhapatnam – 530002.
Tel: 0891 252 6896, 395 4185, 9848191332

**Lata Hospitals :**
Gajuwaka, Visakhapatnam – 530026.
Tel: 0891-251 1351

Subham Prema Hospital:
#9-1-227, Opp: Ramatalkies Cinema Hall Jn., Visakhapatnam – 530003.
Tel: 0891-666 6655

**Pallavi Hospital:**
Maharanipeta, Visakhapatnam. Tel: 0891-2567735, 2567736

## విశాఖ రెస్టారెంట్‌లు

1. ఎండీస్ ఫ్యామిలీ రెస్టారెంట్, బీచ్ రోడ్డు
9848113366, 8985113366
2. హోటల్ న్యూ అనుపమ గ్రాండ్, మిథిలాపురి కాలనీ
9701874255, 9491400500
3. రెడ్ స్పైస్.. ది ఫుడ్ హౌస్
9849700112
4. సన్‌రైస్ రెస్టారెంట్, రుషికొండ
7674888978, 8374298989
5. అతిథి ఇన్, న్యూ రేసపువానిపాలెం
0891 2727567
6. బెస్ట్ వెస్టన్, గాజువాక
929500521
7. దసపల్లా ఎగ్జిక్యూటివ్ కోర్టు, వాల్తేరు మెయిన్ రోడ్డు
0891 2717300 - 305
8. అమరావతి హోటల్స్ & రిసార్ట్స్ డాబాగార్డెన్స్
98667 96491
9. ఫార్చ్యూన్ ఇన్ శ్రీకన్య, ద్వారకానగర్
0891 6688444
10. శ్రీ సాయిరాం పార్లర్, ద్వారకానగర్
0891 9763173
11. వాసన్ పోలి, సర్క్యూట్ హౌస్ ఎదురుగా
88859 79799
12. హోటల్ ఆల్ఫా, జగదాంబ
0891 2761818
13. హోటల్ దసపల్లా, జగదాంబ జంక్షన్
0891 2564825
14. హోటల్ గ్రీన్ పార్కు, వాల్తేరు మెయిన్ రోడ్డు
0891 2564444
15. హోటల్ కృష్ణ టవర్స్, రైల్వే న్యూకాలనీ
93955 54158
16. హోటల్ మేఘాలయ, ఆశీలమెట్ట
0891 2755141
17. ఆరెంజ్ హోటల్, సరస్వతి పార్కు జంక్షన్
0891 2515151
18. క్వాలిటీ ఇన్ వెజ్ కృష్ణ, ద్వారకానగర్
0891 6662666
19. రాయల్ పోర్టు హోటల్, ఆశీలమెట్ట
0891 6622888
20. సరోవర్ హోటల్, ద్వారకానగర్
0891 2755995
21. హోటల్ వెజ్ కృష్ణ, ద్వారకానగర్
0891 6668666

# యూకే నుంచి 100 టన్నుల బంగారాన్ని తీసుకొచ్చిన ఆర్బీఐ



దేశ ఆర్థిక వ్యవస్థ పటిష్ఠత కోసం ఎప్పటికప్పుడు పరిస్థితులకు అనుగుణంగా చర్యలు చేపట్టే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మరో కీలక చర్యకు ఉపక్రమించింది. యూకేలో నిల్వ చేసిన 100 మెట్రిక్ టన్నుల బంగారాన్ని ఆర్థిక సంవత్సరం 2024లో దేశీయ మార్కెట్‌లోకి ఆర్బీఐ తరలించింది. 1991లో 'విదేశీ మారక ద్రవ్య సంక్షోభం' నివారణకు పెద్ద మొత్తంలో బంగారాన్ని ఉపయోగించగా.. తిరిగి మళ్లీ ఇప్పుడే భారీ స్థాయిలో పసిడిని కేంద్ర బ్యాంక్ కదిలించింది. అయితే ఇంత బంగారాన్ని ఆర్బీఐ ఏం చేస్తుంది? అనేది ఆసక్తికరంగా మారింది.

కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి అందుబాటులో ఉన్న నిల్వలను దేశీయంగా బంగారం ధరలను నియంత్రించేందుకు ఆర్బీఐ ఉపయోగించుకోవచ్చని ఆర్థిక నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా గోల్డ్ ఎక్స్ఛేంజ్-ట్రేడెడ్ ఫండ్స్ (జీఈటీఎఫ్) వంటి పెట్టుబడి సాధనాలకు అధిక డిమాండ్ ఏర్పడేలా చేయవచ్చునని పేర్కొంటున్నారు. అంతేకాదు దేశీయంగా పెద్ద మొత్తంలో బంగారం నిల్వలు అందుబాటులో ఉంటే స్థానిక బులియన్ మార్కెట్‌ను బలోపేతం చేసేందుకు సాయపడుతుందని అంటున్నారు.

**ఆర్బీఐ వద్ద ఎంత బంగారం ఉంది?**

మార్చి 2024 నాటికి ఆర్బీఐ వద్ద మొత్తం 822.10 మెట్రిక్ టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయి. ఈ నిల్వలు విదేశాల్లోనూ పెద్ద సంఖ్యలో ఉన్నాయి. ఇతర దేశాల మాదిరిగానే భారత్ కూడా 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్' వంటి ఇతర దేశాల బ్యాంకుల్లో పసిడిని భద్రపరిచింది. తాజాగా ఇంగ్లండ్ నుంచి 100 మెట్రిక్ టన్నుల బంగారాన్ని భారత మార్కెట్‌లోకి తరలించడంతో దేశీయ నిల్వ చేసిన బంగారం మొత్తం పరిమాణం 408 మెట్రిక్ టన్నులకు చేరింది. దీంతో దేశీయంగా, విదేశాల్లో ఉన్న బంగారం నిల్వలు దాదాపు సమానం అయ్యాయి. భారత్‌లో నిల్వ ఉంచిన బంగారంలో 308 మెట్రిక్ టన్నులను నోట్ల జారీ కోసం, మరో 100.28 టన్నుల పసిడి దేశీయ బ్యాంకింగ్ డిపార్ట్‌మెంట్ అస్తిగా ఉన్నాయని గురువారం ఆర్బీఐ విడుదల చేసిన వార్షిక నివేదిక పేర్కొంది. ఇక విదేశాల్లో మొత్తం 413.79 మెట్రిక్ టన్నుల పసిడి నిల్వలు ఉన్నాయని స్పష్టం చేసింది.

**ఆర్బీఐ బంగారాన్ని విదేశాల్లో ఎందుకు నిల్వ చేస్తుంది?**

కేంద్ర బ్యాంక్ ఆర్బీఐ విదేశాల్లో బంగారాన్ని నిల్వచేయడానికి పలు కారణాలు ఉన్నాయి. చారిత్రాత్మకంగా చూసుకుంటే 1990-91లో విదేశీ మారకద్రవ్య సంక్షోభం నివారణకు భారత్ తన బంగారం నిల్వల్లో కొంత భాగాన్ని 'బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్'కు తాకట్టు పెట్టి 405 మిలియన్ డాలర్ల రుణాన్ని తీసుకుంది. అయితే ఈ రుణాన్ని నవంబర్ 1991 నాటికి తిరిగి చెల్లించింది. అయితే అప్పటి రవాణా కారణాల రీత్యా బంగారాన్ని భారత్‌కు తరలించేందుకు ఆర్బీఐ వెనుకడుగు వేసింది. దీంతో యూకేలోనే ఉంచాలని నిర్ణయించింది. మరోవైపు విదేశాలలో నిల్వ చేసిన బంగారాన్ని సులభంగా ట్రేడింగ్ చేసుకునే అవకాశం ఉండడం, ఎక్స్ఛేంజ్‌లు, లాభాల స్వీకరణ కూడా సులభంగా ఉండడంతో అప్పట్లో ఆర్బీఐ ఈ నిర్ణయం తీసుకుంది. దాంతో అప్పటినుంచి అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బంగారాన్ని కొనుగోలు చేసి విదేశాలలోనే నిల్వ చేయడం మొదలుపెట్టింది.

అయితే విదేశాలలో బంగారాన్ని నిల్వ చేయడం ప్రమాదకరమనే విషయాన్ని ఆర్బీఐ ఇటీవలే గుర్తించింది. ముఖ్యంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతల సమయంలో విదేశాల్లో బంగారం నిల్వలు అంత క్షేమం కాదని భావించింది. ఇటీవల ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో పాశ్చాత్య దేశాలు తమ బ్యాంకుల్లో నిల్వ ఉన్న రష్యన్ ఆస్తులను స్తంభింపజేయడాన్ని ఆర్బీఐ క్షుణ్ణంగా గమనించింది. విదేశాలలో నిల్వ ఉన్న ఆస్తుల భద్రతపై ఆందోళన చెందిన ఆర్బీఐ.. యూకే నుంచి బంగారాన్ని స్వదేశానికి తరలించేందుకు నిర్ణయం తీసుకుందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# పరవాడలో ఘనంగా హనుమాన్ జన్మదిన వేడుకలు





**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మండల కేంద్రమైన పరవాడ గ్రామంలో హనుమాన్ జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సినిమహల్ జంక్షన్, సబ్ స్టేషన్ అంజనేయస్వామి దేవాలయంలో ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు దంపతులు, వైకాపా జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రాము నాయుడు, సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శనం చేసుకుని, అనంతరం సినిమా హాల్ జంక్షన్ పంచముఖ ఆంజనేయస్వామి గుడి వద్ద ఏర్పాటు చేసిన అన్న సమారాధన ప్రారంభించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పైల రామచంద్రరావు, రెడ్డి శ్రీను, గండి శ్రీను, పైల అప్పలనాయుడు, రెడ్డి నగేష్, బోండా శ్రీను, కన్నూరు దిలిపి , రెడ్డి వెంకి నాయుడు, పైల బద్రి, బొద్దపు అయ్యబాబు, ఆడారి జానీ, చొప్ప సతీష్, పైల సన్నీ, రెడ్డి రాధ, ఆలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఓట్ల లెక్కింపు రోజున శాంతి భద్రతల పై అవగాహన





**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈ నెల 4 వ తేదీన ఓట్ల లెక్కింపు సందర్భం గా శాంతి భద్రతల నిర్వహణ పై ఉత్తర మండలం సహాయ పోలీస్ కమిషనర్ సునీల్ ప్రజలకు, రాజకీయ పక్ష నేతలకు అవగాహన కల్పించారు. స్థానిక తగరపువలస పరిధి గోస్థనీ బ్రిడ్జ్ దగ్గర గల ఓ ఫంక్షన్ హాల్ లో అవగాహనా కార్యక్రమం జరిగింది. భీమిలి సి ఐ రమేష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఏసీపీ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపును దృష్టిలో ఉంచుకొని రాజకీయ పక్షాల నేతలు, కార్యకర్తలు సామాజిక మధ్యామాల ద్వారా ఎటువంటి కవ్వింపుసమాచారాలను పెట్టారాదని, ఎవ్వరిని రెచ్చగొట్టే ప్రయత్నాలు చేయవద్దని స్పష్టం చేసారు. ఫలితాలు ఎలా ఉన్నప్పటికీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు హుందా తనం తో వ్యవహరించి శాంతి భద్రతల పరిరక్షణ లో భాగస్వాములు కావాలని కోరారు. ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే అటువంటి వారిని చట్ట ప్రకారం శిక్షంచి వారిని కారాగారం లో నిర్భందిస్తామని హెచ్చరించారు. 3,4,5,6తేదీలలో 144 వ సెక్షన్ అమలు లో ఉంటున్న దృష్ట్యా బహిరంగ ప్రదేశాలలో గాని, ఇబ్బందిక లిగించే ప్రదేశాలలో మద్యం సేవించరాదని ఆయన స్పష్టం చేసారు. సమావేశం లో ఎస్ ఐ లు, పోలీస్ సిబ్బంది, రాజకీయ పక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో రాణించి రాష్టానికి మంచి పేరు తీసుకు రావాలి : డిప్యూటీ మేయర్





**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర స్థాయి రగ్బీ క్రీడలు ఆడుతున్న క్రీడాకారులు బాగా రాణించి రాష్టానికి మంచి పేరు తీసుకు రావాలని జీవీఎంసీ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ కోరారు. భీమిలి మండలం బీచ్ రోడ్ తిమ్మాపురం విజ్ఞాన్ స్కూల్ లో రాష్ట్ర స్థాయి రగ్బీ క్రీడాలను ఆయన ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్ రగ్బీ సంఘము ఆధ్వర్యంలో9 వ రాష్ట్రస్థాయి రగ్బీ జూనియర్ బాలబాలికలకు నిర్వహించిన ఛాంపియన్ షిప్ పోటీలో పాల్గొన్న 13 జిల్లాల క్రీడాకారులను నిర్వాహకులు డిప్యూటీ మేయర్ కు పరిచయం చేసారు. ఈ సందర్భంగా క్రీడాకారులు ఆడుతున్న రగ్బీ క్రీడ ఆకట్టుకొన్నది. కార్యక్రమం లో రగ్బీ సంఘము రాష్ట్ర కార్యదర్శి బి రామాంజనేయులు, జిల్లా అధ్యక్షులు లలిత్ కుమార్, కార్యదర్శి కిషోర్, స్కూల్ ఏ ఓ సురేష్, వివిధ జిల్లాల నుండి కోచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

# అధికారం అండతో పేదల భూములు కొట్టేసేందుకు కుట్ర



**మంగళగిరి:** దాదాపు రూ. 2 వేల కోట్లు విలువ చేసే పేదల భూములను పెద్ద సారుగా చెప్పబడుతున్న సీఎస్ ఆయన కుమారుడు, వారి బినామీలు కొట్టేసేందుకు యత్నిస్తున్నారని దాన్ని ప్రశ్నించిన జనసేన నేత మూర్తియాదవ్ ను బెదిరిస్తున్నారని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య మండిపడ్డారు. భూ దందా ఆరోపణలు ఎదుర్కొంటున్న జవహర్ రెడ్డి సీఎస్ గా కొనసాగితే 4వ తేదీ ఎన్నికల కౌంటింగ్ సక్రమంగా జరిగే అవకాశం లేదని భూ దందాలో ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఎస్ పై రాష్ట్ర గవర్నర్ వెంటనే విచారణకు ఆదేశించాలని. ఎలక్షన్ కమిషన్ సీఎస్ పదవినుండి జవహర్ రెడ్డిని తప్పించాలని భూ దందాపై రాజేంద్రనాథ్ రెడ్డి సుమోటో కేసు నమోదు చేయాలని వర్ల రామయ్య డిమాండ్ చేశారు. మంగళగిరి టీడీపీ జాతీయ ప్రధాన కార్యలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

**విశాఖలో భూ దందాపై వర్ల రామయ్య ప్రశ్నల వర్షం : త్రిలోక్ అనే వ్యక్తి ఎవరు?**

ఈ త్రిలోక్ అనే వ్యక్తి ఎవరు.. ? విశాఖ కలెక్టర్ మల్లికార్జున, విజయనగరం జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిలకు ఇతను ఎలా తెలుసు? తెలిస్తే ఎలా తెలుసో చెప్పాలి. తెలిస్తే ఎవరు పరిచయం చేశారు? పెద్దసారేనా, వారి తనయుడా? పేదల భూములను కొట్టేయడానికి పంపారా? పేదల భూములను అప్పనంగా అతి తక్కువ ధరకే ఎలా కొట్టేశారు. అక్రమంగా పేదలను భూములను ఎలా రిజిస్ట్రేషన్ చేసుకున్నారు? కార్తిక అప్పల పైడమ్మ భూమిని తక్కువ ధరకు కొట్టేసి రిజిస్ట్రేషన్ చేయించకున్న తీరే వీరి భూ దందాకు ఉదాహరణ.

**సీఎస్ పై గవర్నర్ విచారణకు ఆదేశించాలి**

అధికారులపై ఆరోపణలు వస్తే పాలన యంత్రాంగం, ఏసీబీ ఊరుకుంటుందా? వెంటనే ఎంక్వైరీ వేసి నిర్ధోషిత్వాన్ని నిరూపించుకోమని చెబుతారు. ఇప్పుడు చేతులు అన్ని సీఎస్ వైపు చూపిస్తున్నాయి. వెంటనే గవర్నర్ సీఎస్ పై విచారణకు ఆదేశించాలి. సీఎస్ పదవి నుండి జవహర్ రెడ్డి పక్కన పెట్టాలి. భూ దందాపై ఏసీబీ రాజేంద్రనాథ్ రెడ్డి వెంటనే సుమోటో కేసు నమోదు చేయాలి. ఏసీబీలో నిజాయతీగలిగిన అధికారికి ఆ కేసును అప్పగించాలి. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఎస్ అధికారంలో ఉంటే ఎన్నికల కౌంటింగ్ సక్రమంగా జరిగే అవకాశం లేదు. కౌంటింగ్ సంబంధించిన ఏ ఒక్క ప్రకటన సీఎస్ చేయడానికి వీలు లేకుండా చూడాలి. వెంటనే కేంద్ర ఎన్నికల సంఘం చర్యలు తీసుకోని సీఎస్ ను పదవి నుండి తొలగించాలి. ఎన్నికల కౌంటింగ్ సజావుగా జరిగేలా చూడాలి.

**విశాఖ భూ దందాపై సీబీఐ తో విచారణ చేపట్టాలి**

పట్టాలు ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ, బీసీల భూముల దగ్గరకు వెళ్లి సీఎస్ చూసి వస్తారు. తరువాత త్రిలోక్ ముఠా గద్దలాగా అక్కడ వాలి పేదలను భ్రమ పెట్టి భూములను కొట్టేస్తున్నారు. రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని కోరాల్సిన అధికారి ఇలా చేయం కరెక్టేనా? త్రిలోక్ ముఠా కంచే వేయడానికి వెళితే రైతులు తిరగబడ్డారు. సీఎస్ ను కూడా బూతులు తిట్టారని వార్తలు వస్తే ఎందుకు స్పందించడంలేదు. తప్పు చేయకుంటే దానికి నాకు సంబంధంలేదని ఎందుకు ఖండించడంలేదు? సీఎస్ పేరు చెప్పి ముఠా పేట్రేగి పోతున్నారని వార్తలు వస్తుంటే జవహర్ రెడ్డి ఎందుకు నోరు మెదపరు? ఈ భూ దందాపై గవర్నర్ పూర్తి విచారణకు ఆదేశించాలి. సీబీఐ తో గాని, హైకోర్టు సిట్టింగ్ జడ్జీతో గాని విచారణ చేపట్టి భూ దందాలో ఉన్న కుట్రదారులందరిని బయట పెట్టి కటకటాల్లోకి నెట్టాలి అని వర్ల రామయ్య కోరుతున్నారు.

# కౌంటింగ్‌కు సర్వం సిద్ధం

## మరో రెండు రోజుల్లో తేలనున్న భవితవ్యం



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** సార్వత్రిక ఎన్నికల కౌంటింగ్ సమయం దగ్గర పడింది. మరో రెండు రోజుల్లో రాజ కీయ పార్టీల అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. జిల్లా కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఓట్లు లెక్కింపుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసారు. కౌంటింగ్ రోజు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత, జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా అధికారులతో సమావేశాలు నిర్వహించి ఎప్పటికప్పుడు ఆదేశాలు జారీ చేస్తూ భద్రతా చర్యలపై దిశా నిర్దేశం చేస్తున్నారు. కౌంటింగ్ కేంద్రాలో ఐరన్ గ్రిల్స్ వేయించి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ప్రకాశవంతమైన విద్యుత్ దీపాలు, బారికేడింగ్ ఏర్పాటు చేసారు. కౌంటింగ్ అధికారులకు, సిబ్బందికి, కౌంటింగ్ ఏజెంట్లకు వేరు వేరుగా ప్రవేశ మార్గాలు ఏర్పాటు చేసారు. మీడియా సెంటరుకు రౌండ్ల వారీగా ఫలితాలు చేరవేయడానికి ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. కౌంటింగ్ కేంద్రాల చుట్టూ సిసి కెమోరాలతో పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసారు. డిగ్రీ కళాశాల మార్గంలో భారీ వాహనాల రవాణాను నిషేదించారు. అదేవిధంగా 144 సెక్షను అమలు చేస్తున్నారు.

**కౌంటింగ్ ప్రక్రియ ఇలా**

జిల్లాలో మూడు కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసారు. జిల్లా కేంద్రమైన పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అరకు వ్యాలీ అసెంబ్లీ సెగ్మెంట్లకు పాడేరు అసెంబ్లీ సెగ్మెంట్లకు వేరు వేరి కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసారు. అదే విధంగా అరకు పార్లమెంటు నియోజక వర్గానికి సంబంధించి అరకు, పాడేరు నియోజక వర్గాలకు ప్రత్యేకంగా కౌంటింగ్ ఏర్పాట్లు చేసారు. రంప చోడవరం నియోజక వర్గానికి రంపచోడవరం గిరిజన సంక్షేమ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో కౌంటింగ్ ఏర్పాటు చేసారు. నాలుగవ తేదీ ఉదయం ఐదు గంటలకు కౌంటింగ్ సిబ్బంది విధులకు హాజరై వారికి కేటాయించిన టేబుళ్లకు చేరుకుంటారు. ఎనిమిద గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుంది. ముందుగాపోస్టల్ బ్యాలెట్లను, ఇటిపిబి ఎస్ ఓట్లు లెక్కిస్తారు. అనంతరం ఇవి ఎంలలో ఉన్న ఓట్లను లెక్కిస్తారు. జిల్లా కలెక్టర్, రిటర్నింగ్ అధికారులు ప్రతీ రోజు స్ట్రాంగ్ రూంలను సందర్శించి భద్రతా చర్యలు పరిశీలిస్తున్నారు.

**జిల్లా కలెక్టర్ ఆదేశాలు**

సార్వత్రిక ఎన్నికల ఓట్లు లెక్కింపు సమీపిస్తున్న వేళ జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత ఇప్పటికే రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులతో పలు దఫాలు సమావేశాలు నిర్వహించి ఓట్లు లెక్కింపుపై దిశా నిర్దేశం చేసారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ అనంతరం ఇవిఎంలు కౌంటింగ్ ప్రక్రియ చేపడతారు. ఓట్లు లెక్కింపు ప్రక్రియలో రిటర్నింగ్ అధికారుల నిర్ణయమే తుది నిర్ణయమని స్పష్టం చేయడం జరిగింది.

**మూడంచెల భద్రతా చర్యలు**

కౌంటింగ్ ప్రశాంతంగా జరగడానికి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా తగిన భద్రతా చర్యలు చేపట్టారు. కౌంటింగ్ సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కౌంటింగ్ కేంద్రాల వద్ద మూడంచెల భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. స్ట్రాంగ్ రూముల నుండి కౌంటింగ్ కేంద్రాలకు ఇవిఎం ల తరలింపులో తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు స్పష్టంగా వివరించారు. అదేవిధంగా రాజకీయ పార్టీల అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లు రాకపోకలు సాగించే విధానంపై సుస్పష్టమై సూచనలు చేసారు.

**కౌంటింగ్ కేంద్రాలకు ఇలా**

అరకు అసెంబ్లీ నియోజక వర్గం, పార్లమెంటు నియోజక వర్గాలకు చెందిన అభ్యర్థులు, ఏజెంట్లు, కౌంటింగ్ సిబ్బందిని స్థానిక ఎంపిడి ఓ కార్యాలయం జంక్షన్ నుండి వచ్చే మార్గం లో డిగ్రీ కళాశాలకు పవేశం కల్పిస్తామన్నారు. పాడేరు అసెంబ్లీ నియోజక వర్గం అరకు పార్లమెంటు నియోజకవర్గానికి చెందిన అభ్యర్థులు, ఏజెంట్లను, కౌంటింగ్ సిబ్బందిని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం నుండి డిగ్రీ కళాశాలకు చేరుకోవడానికి అనుమతిస్తామని స్పష్టం చేసారు. కౌంటింగ్ అధికారులు, ఏజెంట్లు, మీడియాకు జారీ చేసిన పాసులను వెంట తీసుకుని రాకపోతే అనుమతించరు. కౌంటింగ్ కేంద్రంలో కౌంటింగ్ సూపర్ వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లతో పాటు మైక్రో అబ్జర్వర్లు ఉంటారు.

**తొలిసారి ఓట్లు లెక్కింపు**

గత ఎన్నికలలో విశాఖపట్నం స్వర్ణ భారత స్టేడియంలో కౌంటింగ్ నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి జిల్లాలలో జరుగుతున్న మొట్టమొదటి ఓట్లు లెక్కింపు సజావుగా నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని అధికారులు కృషి చేస్తున్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు పూర్తి చేసారు. అదే విధంగా విజయవంతంగా కౌంటింగ్ పూర్తి చేయడానికి పలు దఫాలుగా అభ్యర్థులు, రాజకీయ పార్టీల ఏజెంట్లతో సమావేశాలు నిర్వహించి కౌంటింగ్ ప్రక్రియపై అవగాహన కల్పించారు.

# కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్స్ లో 83 వాహనాలను సీజ్ చేసిన అనకాపల్లి జిల్లా పోలీసులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ వారి ఆదేశాల మేరకు చోడవరం ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్సైలు శేఖరం, సూర్యనారాయణ మరియు అనకాపల్లి సబ్ డివిజన్ పోలీస్ సిబ్బందితో చోడవరంలోని ఐటిఐ కాలనీలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లి నిర్వహించి సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 50 ద్విచక్ర వాహనాలు, 1 ఆటోను చోడవరం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

ఎలమంచిలి సర్కిల్ ఇన్స్పెక్టర్ గఫూర్ ఆధ్వర్యంలో ఎలమంచిలి రూరల్ ఎస్సై సింహాచలం మరియు సర్కిల్ పోలీస్ సిబ్బందితో ఎలమంచిలి మండలం, పెద్దపల్లి గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లి నిర్వహించి సరైన ధ్రువీకరణ పత్రాలు లేని 32 ద్విచక్ర వాహనాలను ఎలమంచిలి రూరల్ పోలీసులు. స్వాధీన పరుచుకున్నారు. ఈ సందర్భంగా అధికారులు సంబంధిత గ్రామాల ప్రజలతో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల ఫలితాలు వెలువడ నున్న సందర్భంగా గ్రామాల్లో ఎటు వంటి అవాంఛనీయ ఘటనలు జరగ కుండా, ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ జరిగే విధంగా పటిష్ట భద్రత చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కు, అనుమానస్పద వ్యక్తుల కదలికలు గుర్తించేందుకు, వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు.

రికార్డులు సక్రమంగా లేని వాహనాల పరిశీలించి, పత్రాలు సక్రమంగా ఉన్న వాహనాలను రిలీజ్ చేస్తామని, రికార్డులు సక్రమంగా లేని వాహనాలను సీజ్ చేసి, చట్టపరమైన చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. అనుమానస్పద వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసేందుకు ఎస్పీ మురళీకృష్ణ ఆదేశాలతో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ చేపట్టామన్నారు. ప్రజలు ఎటువంటి అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొన రాదని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.

ఈ కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లలో అనకాపల్లి, నర్సీపట్నం మరియు పరవాడ సబ్ డివిజన్ పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సహస్ర తులసి పూజ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో ప్రతి శనివారం నిర్వహించు సహస్ర తులసి పూజ ఉదయం: 09.00 గంటలకు నిర్వహించబడినది. ఈ సేవలో ఉభయదాతలు పాల్గొన్నారు ఈ పూజ రుసుము రూ.1500/-.లు. ప్రత్యేక పూజను పరోక్ష పద్ధతిలో చేసుకొనుటకు ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కొత్తరోడ్, అకౌంట్ నెం.060810011006691, IFSC కోడ్ UBIN 0806081లో చెల్లించవచ్చును. మరియు ఇతర వివరములకు 0891 2566514, 8985515989 నెంబర్లలో సంప్రదించవచ్చును. శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంనకు దత్తత దేవలయమగు శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి దేవాలయములో, హనుమద్ జయంతి సందర్భంగా తేది. 01-06-2024 శనివారం శ్రీ ఆంజనేయ స్వామికి శాస్త్రోక్తంగా మూలమంత్ర హెూమం, పంచామృతాభిషేకము, తమలపాకులు మరియు సిందూరముతో సహస్రనామార్చన పూజ నిర్వహించుట జరిగినది. కార్యక్రమములలో ఆలయ కార్యనిర్వహణాధికారి పి. శ్రీనివాసులు రెడ్డి మరియు భక్తులు పాల్గొనుట జరిగినది.









VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారు మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.